విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 185 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 30 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 185 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 30 TUESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


# శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత.. పర్యాటకుల సందడి!



శ్రీశైలం: భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మూడు గేట్లను 10 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.మధ్యాహ్నం 3గంటల సమయానికి శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.90 అడుగులుగా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 182.61 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 4,67,210 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 82,738 క్యూసెక్కులుగా ఉంది. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో మూడు గేట్లను ఎత్తిన కర్నూలు చీఫ్ ఇంజినీర్ కబీర్ బాషా.. ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 81వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదలైంది. కృష్ణమ్మ పరవళ్లు తొక్కడాన్ని వీక్షించేందుకు సందర్శకులు తరలివస్తున్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు.. సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం

అమరావతి: పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గృహ నిర్మాణ శాఖపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం కేటాయించాలని నిర్ణయించినట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి వెల్లడించారు. గ్రామాల పరిధిలో పేదలకు మూడు సెంట్లు, పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల స్థలాన్ని ఇవ్వాలని.. కొత్త లబ్ధిదారులకు ఈ విధానం అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇళ్ల నిర్మాణమనేది తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఉంటుందని సీఎం చంద్రబాబు



స్పష్టం చేశారు. రాబోయే 100 రోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. వచ్చే ఏడాది కాలంలో 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులను పక్కన పెట్టేసిందన్నారు. ఇళ్లు పూర్తయినా పేమెంట్లు చెల్లించ లేదని.. ఇలాంటి బాధిత లబ్ధిదారులకు చెల్లింపులు జరపాలని చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. మధ్య తరగతి ప్రజలకు ఎంఐజీ లే అవుట్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం చేపట్టి తక్కువ ధరలకు ఇళ్లను నిర్మించి ఇస్తామని చెప్పారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలనే అంశంపై చర్చ జరిగిందని.. ఇప్పటికే ప్రారంభించిన ఇళ్లను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించలేదని.. అలాంటి చోట మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఒక్క హౌసింగ్ శాఖలోనే రూ.10 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-2019 మధ్య కాలంలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్ర నిధులతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

# చుక్కల భూముల వ్యవహారంలో అక్రమాలు గుర్తించాం: ఆర్పీ సిసోదియా



అమరావతి: అన్నమయ్య జిల్లా మదనపల్లె ఘటన కుట్రకోణంలోనే జరిగిందని.. సబ్ కలెక్టరేట్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా అన్నారు.అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "దస్త్రాల దహనం ఘటనపై వాచ్‌మెన్‌ను విచారించా. ఘటన జరిగిన 15 నిమిషాల్లోనే అగ్నిమాపక సిబ్బంది వచ్చారు. అప్పటికే సబ్ కలెక్టరేట్‌లో కిటికీలు, అద్దాలు పగిలిపోయాయి. రసాయనం వాడకుండా భారీగా మంటలు వచ్చే అవకాశం లేదు. కార్యాలయంలోకి మోటార్ ఆయిల్ తెచ్చి ఉంటారు. కార్యాలయంలో కొన్ని తప్పుడు దస్త్రాలు ఉన్నట్లు తెలిసింది. తహసీల్దార్ నివేదికలు, సంతకం ఫోర్జరీ చేసినట్లు తేలింది. చుక్కల భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు గుర్తించాం. చుక్కల భూముల్లో 14వేల ఎకరాలు ఒకేసారి ఫ్రీహోల్డ్ అయ్యాయి. ఈ భూములన్నీ ప్రైవేటు వ్యక్తులకే కట్టబెట్టారు" అన్నారు.సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ దస్త్రాల దహనం కేసులో కొందరు అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే. పూర్వ ఆర్డీవో మురళి, ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌ను సస్పెండ్ చేస్తూ ఆర్పీ సిసోదియా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# సమయం వస్తే పెద్దిరెడ్డి అయినా.. జగనైనా చర్యలు తప్పవ్: మంత్రి అనగాని

అమరావతి: మనదపల్లె సబ్ కలెక్టరేట్ ఘటనలో కుట్రకోణం ఉందని.. దీని వెనుక ఎంతటి వారున్నా శిక్షార్హులేనని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.సమయం వస్తే పెద్దిరెడ్డి అయినా.. జగనైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గతంలో కొందరు ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన భూములపై సమీక్షిస్తామని.. రూ.కోట్ల విలువ చేసే భూములను లక్షల రూపాయలకే కేటాయిస్తారా? అని ప్రశ్నించారు. సోమవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ అమరావతిలోని సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. "రెవెన్యూ కార్యాలయంలోనే భద్రత లేని పరిస్థితి నెలకొంది. రెవెన్యూశాఖ కార్యదర్శి మూడు రోజులపాటు మదనపల్లెలోనే ఉన్నారు. మదనపల్లె ఘటనపై అధ్యయనం చేసి సీఎంకు నివేదిక ఇచ్చారు. మదనపల్లెలో జరిగిన అన్యాయాలపై ప్రజలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు ఇచ్చారు. ముగ్గురు అధికారుల్ని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చాం" అన్నారు.

**క్యూఆర్ కోడ్‌తో కొత్త పాసు పుస్తకాలు**

"అసైన్డ్ భూముల సమస్యలపైనా రెవెన్యూశాఖ అధ్యయనం చేస్తుంది. ఎన్ని భూములు 22ఏ కింద ఉన్నాయి.. ఎన్ని తొలగించారనేది పరిశీలించాలి. వైకాపా హయాంలో భారీగా



భూపందేరాలు చేశారు. వైకాపా హయాంలో ప్రైవేటు వ్యక్తులకు భూములు దోచిపెట్టారు. దోచిపెట్టిన భూముల్ని వెనక్కి తీసుకోవడంపై సమీక్ష జరిగింది.భూ సర్వే పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. భూసర్వే ఇబ్బందులను గ్రామసభల్లోనే పరిష్కరించుకోవాలి. జగన్ పేరిట 77లక్షల సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. వాటిని తొలగించేందుకే రూ.15కోట్లు ఖర్చవుతుంది. క్యూఆర్‌కోడ్‌తో కొత్త పాసు పుస్తకాల తయారీ జరుగుతోంది" అని మంత్రి వివరించారు.

# క్వాడ్‌తోనే ఇండో-పసిఫిక్‌కు స్వేచ్ఛ, రక్షణ : జైశంకర్

న్యూఢిల్లీ : క్వాడ్ దేశాల బృందం మాత్రమే ఇండో-పసిఫిక్‌లో స్వేచ్ఛ, సుస్థిరతను కాపాడుతుందని విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. జపాన్‌లోని టోక్యో నగరంలో క్వాడ్ విదేశాంగ మంత్రుల స్థాయి కాంక్లేవ్ సోమవారం ప్రారంభమైంది. ఈసందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ.. క్వాడ్ దేశాల బాధ్యతలైన అంతర్జాతీయ నిబంధనల అమలు, గ్రూపులోని దేశాల మధ్య సమన్వయ సహకారం ఈ ప్రాంతంలో శాంతి, రక్షణ, సుస్థిరతను కాపాడుతుందన్నారు. ఈ ప్రాంతంలో చైనా తన బలాన్ని గణనీయంగా పెంచుకొంటున్న నేపథ్యంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకొన్నాయి. క్వాడ్ కూటమి ఇక్కడ బలంగా పనిచేస్తుందనే సంకేతాలను పంపాలన్నారు."ఇండో-పసిఫిక్‌ను



స్వేచ్ఛగా, సుస్థిరంగా ఉంచగలిగే ఏకైక కూటమి ఇదొక్కటే. ఈ ప్రాంత సుసంపన్నతను రక్షిస్తుంది. ఈ క్రమంలో మన రాజకీయ పరస్పర అవగాహన చాలా ముఖ్యం. మన ఆర్థిక భాగస్వామ్యాలు పెరగాలి. సాంకేతిక పరిజ్ఞానం విషయంలో సహకారం బలపడాలి. ప్రజల మధ్య సంబంధాలు మరింత గట్టిపడాలి" అని సదస్సులో జైశంకర్ పేర్కొన్నారు.ఈ సమావేశానికి అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకన్, జపాన్ మంత్రి యోకు కమికవా, ఆస్ట్రేలియా మంత్రి పెన్నీవాంగ్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆస్ట్రేలియా మంత్రి వాంగ్ మాట్లాడూతూ.. నేరుగా చైనా పేరును ప్రస్తావించారు. ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని కాపాడాలని, బాధ్యతాయుతంగా పోటీపడాలని సూచించారు.భారత్ ఆధ్వర్యంలో ఈ ఏడాది క్వాడ్ దేశాధినేతల సదస్సు జరగనుంది. దీనికి హాజరయ్యేందుకు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కట్టుబడి ఉన్నారని శ్వేతసౌధం ఇటీవలే ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సదస్సు భారత్‌లో జరగాల్సి ఉంది. ఇప్పటికే దీనిని అమెరికా విజ్ఞప్తి మేరకు న్యూఢిల్లీ రీషెడ్యూల్ చేసిన విషయం తెలిసిందే.

# వైకాపా నేతలు ఖజానాను ఖాళీ చేసేశారు: ఏపీ మంత్రి నారాయణ



అమరావతి: వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేదలు అనేక అవస్థలు పడ్డారని ఆంధ్రప్రదేశ్ మంత్రి పి.నారాయణ వ్యాఖ్యానించారు. రాజధాని గ్రామాల్లోని టిడ్కో ఇళ్లను మంత్రి నారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " మా హయాంలో నాణ్యమైన సామగ్రితో టిడ్కో ఇళ్లను కట్టాం. టిడ్కో ఇళ్ల వద్ద అనేక వసతులను ఏర్పాటు చేయాలని ప్రణాళికలను రచించాం. మా ప్రభుత్వ హయాంలో 5 లక్షల ఇళ్లకు అనుమతి ఇచ్చాం. 4.45 లక్షల ఇళ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచాం. 2019 నాటికి 77,371 ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తి చేశాం. వైకాపా వచ్చాక టిడ్కో ఇళ్ల సంఖ్యను 2.62 లక్షలకు కుదించారు. వైకాపా వచ్చాక అంతా పక్కన పెట్టేసింది.టిడ్కో ఇళ్ల వద్ద రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వసతిని కల్పిస్తాం. మరో మూడు నెలల్లో వసతులను కల్పిస్తాం. వైకాపా నేతలు మొత్తం ఖజానాను ఖాళీ చేసి వెళ్లారు. ఏది చేయాలన్నా ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉంది. రాజధాని రైతులకు త్వరలోనే కౌలు మొత్తం విడుదల చేస్తాం. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకులను కోరతాం" అని నారాయణ తెలిపారు.

# జగన్.. అహంకారమే మీ పతనానికి కారణం: షర్మిల

అమరావతి: వైకాపా అధ్యక్షుడు జగన్ మూర?త్వానికి ఆయన్ను మ్యూజియంలో పెట్టాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిలదీయాలని చెబితే.ఆయనకు కొమ్ముకాసినట్లుందా?అని ప్రశ్నించారు. జగన్ అద్దంలో చూసుకుంటే ఇప్పుడు కూడా ఆయనకు చంద్రబాబే కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా జగన్‌పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. "సామాజిక మాధ్యమాల్లో నన్ను కించపరిచేంత ద్వేషం ఉంది. మాకు అలాంటి ద్వేషం లేదుగానీ, తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించ కూడదని ఎక్కడైనా ఉందా? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకుంది. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు. కాబట్టే.. తప్పు అని కచ్చితంగా చెప్పాం. చట్ట సభను గౌరవించకపోవడం తప్పు. అందుకే రాజీనామా చేయాలన్నాం.వైఎస్ఆర్ విగ్రహాలను



కూల్చేస్తే.. స్వయంగా అక్కడికి వెళ్లి, ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించింది నేనే. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలను కూల్చకుండా ఉంటే.. ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే.. ఈరోజు వైఎస్ఆర్‌కు ఇంత అవమానం జరిగి ఉండేది కాదు. వైకాపాలో వైఎస్ఆర్‌ని, విజయమ్మను అవమానించిన వాళ్లే పెద్దవాళ్ల కదా. అసెంబ్లీలో పోరాడటం మీకు చేతకాదు. మీకు మీడియా పాయింటే ఎక్కువ.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేసినందుకు గర్వపడుతున్నాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతులను నిలువునా మోసం చేయడం నిజం కాదా? రూ.3 వేల కోట్లతో ప్రతి ఏడాది ధరల స్థిరీకరణ నిధి అన్నారు. రూ.4 వేల కోట్లతో ప్రతి ఏడాది పంట నష్ట పరిహారం అన్నారు. వైఎస్ఆర్ జలయజ్ఞం పథకానికి తూట్లు పొడిచారు. మద్యపాన నిషేధం అని దగా చేశారు. మీ కంటే మోసగాళ్లు.. విశ్వసనీయత కోల్పోయిన వాళ్లు ఉంటారా? మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం.. భాజపాతో అక్రమ సంబంధం పెట్టుకున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను భాజపాకు తాకట్టుపెట్టారు. మీ అహంకారమే మీ పతనానికి కారణం" అంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# నరకంలో జీవిస్తున్నాం.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సివిల్స్ విద్యార్థి లేఖ

దిల్లీ: వరదల కారణంగా దిల్లీ లో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతి సంచలంగా మారింది. నగర అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందంటూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే వారి మరణాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సివిల్స్ విద్యార్థి ఒకరు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి లేఖ రాశాడు.సివిల్స్ విద్యార్థి అవినాశ్ దూబే ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో ఉన్న లోపాలను లేఖలో వివరించాడు. "ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ విద్యనభ్యసించడమనేది మా ప్రాథమిక హక్కు. నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు వాటిల్లితోంది. మాకు సురక్షితమైన వాతావరణం అవసరముంది. అప్పుడే నిర్భయంగా చదువుపై దృష్టి సారించగలం. దేశ అభివృద్ధిలో భాగమవ్వగలం" అని పేర్కొన్నాడు.తమతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పేలవమైన మౌలిక సదుపాయల గురించి వెల్లడించాడు. దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు పడినప్పుడల్లా నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నాడు. నిబంధనలను ఉల్లంఘించి బేస్‌మెంట్‌లను లైబ్రరీలుగా మార్చారని.. వారి నిర్లక్ష్యం వల్లే ఆ



ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించాడు. తామంతా నరకంలో జీవిస్తున్నట్లు లేఖలో ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యార్థుల మరణాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించాడు.కాగా.. ఇటీవల దిల్లీలో రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. విద్యార్థుల ఆందోళనతో కోచింగ్ సెంటర్ యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది.

# ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 29 : ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అధికారులు పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఆన్ లైన్ ద్వారా మండల స్థాయి అధికారులతోనూ ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించుకున్నారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపగా, మిగిలిన వాటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. మహిళ శిశు సంక్షేమ శాఖ పరిధిలో 7 అర్జీలు, రేపల్లె ఆర్డిఓ పరిధిలో 6 అర్జీలు, చీరాల ఆర్డీవో పరిధిలో రెండు అర్జీలు పెండింగ్లో ఉండడంపై ఆయన ఆరా తీశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా విధులు నిర్వహిస్తే కుదరదన్నారు. చిత్తశుద్ధితో పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఇసుకను ఇష్టానుసారంగా తొవ్వుకుని వెళ్తుంటే అధికారులు నిర్లిప్తంగా చూస్తూ ఉంటారా అని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని కొనసాగించాలన్నారు. దళారీల అక్రమాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు నియమిస్తామన్నారు. నియమించిన కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తదుపరి ఇచ్చే నివేదిక ఆధారంగా సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకానికి మార్గదర్శకాలు విడుదలైన నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు, పంచాయితీ తీర్మానాల ఆధారంగా పనులు కేటాయించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. సచివాలయం సిబ్బందితో లబ్ధిదారుల మ్యాపింగ్ చేసి బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసి ఇవ్వాలన్నారు. పింఛన్ నగదు పంపిణీ చేసే వరకు ఎంపీడీవోలకు, సదరు సిబ్బందికి సెలవులు మంజూరు చేయరాదన్నారు. జిల్లాస్థాయి అధికారులు సైతం కలెక్టర్ అనుమతి పొందాలన్నారు. మండల కేంద్రాన్ని విడిచి అధికారులు వెళ్ళరాదని సూచించారు. పంద్రాగస్టు వేడుకలలో సకటాలు, స్టాల్స్ ఉండాలని అధికారులకు తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్య నభ్యసిస్తూ పదో తరగతిలో 573 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి చేబ్రోలు అరవింద్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో ఎంపిక కావడంతో విద్యార్థికి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి రవీందర్, ఆయాశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డిఐజికి ఎస్పీ ఘన స్వాగతం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 29 : అన్నమయ్య జిల్లాకు విచ్చేసిన కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ కు జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఘనంగా స్వాగతం పలికారు. డిఐజి అన్నమయ్య జిల్లాలో పర్యటనలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా ఎస్పీ పూల మొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. అనంతర%శీ% డిఐజి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శి%శీ%చారు. ఈ క్రమంలో ముందుగా జిల్లా ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది డిఐజి కి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్ వేధిస్తున్నాడని బాలికల ఫిర్యాదు



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) జూలై 29 : లక్కిరెడ్డి పల్లి మండలం చౌటపల్లి లోని రవీంద్ర నగర్ ఎంపిపి పాఠశాలలో ఓ కీచక టీచర్ విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ లు అక్కడికి చేరుకుని విద్యార్థినులతో మాట్లాడారు. టీచర్ తమతో చాలా అసభ్యకరంగా ప్రవర్తించాడని బాధిత బాలికలు చెప్పుకొచ్చారు. సెలవు పై ఉన్న ఆ కీచక ఉపాధ్యాయుడు పాఠశాలకి వచ్చిన తర్వాత విచారించి చర్యలు చేపడతామని ఎంఈఓ తెలిపారు.

# ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అంశంపై అవగాహన సదస్సు



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 29 : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల ఇండక్షన్ తరగతుల నిర్వహణలో భాగంగా ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అంశంపై అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కే.పీ.వి సుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, పూర్వ విద్యార్థులు సంస్థలను స్థాపించి ప్రత్యక్షంగా పరోక్షంగా వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని తెలియజేశారు. కావున విద్యార్థిని విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని, ఇంటి నుంచి ప్రాజెక్ట్ కంప్లీట్ చేసి ఆదాయ వనరులు మెరుగుపరుచుకోవాలని, నవ కల్పనలు, యువతరం ఆలోచన విధానం ద్వారా కొత్త వ్యాపారాలు , అంకుర సంస్థలు వస్తున్నాయన్నారు. ప్రపంచానికి నీవు పరిచయం చేసుకోవాలంటే నీ ఆలోచనలకు పదులు పెట్టి నీ అవసరం ప్రపంచానికి సంస్థలకు ఉన్నదని నిరూపించుకోవాలంటే ముందుగా నీలో స్కిల్స్ పెంచుకోవాలని, అందుకు చదువుకునే సమయం నుండే ఆలోచన పెంచుకొని, టెక్నాలజీకి యువత బానిస కాకుండా టెక్నాలజీని ఉపయోగించుకుని సంకల్పబలంతో అభివృద్ధి పథం వైపు యువత పయనించాలని అభిప్రాయపడ్డారు. ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్యమైన విద్యను అందించడానికి నాక్ మరియు అటానమస్ హెూదా గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేశామని, అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు 100% ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని వివరించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్న్షిప్ ప్రాజెక్ట్స్ , కమ్యూనికేషన్ ప్రాజెక్ట్స్ మరియు సోషల్ నెట్ వర్కింగ్ ను సరైన రీతిలో ఉపయోగించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. భారతదేశంలో యువత శాతం అధికమని అందుకు ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ ద్వారా మన భారత దేశ అభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఉద్యోగ సాధనే ధ్యేయం కాకుండా, అంకుర సంస్థలు స్థాపించి ఉద్యోగ అవకాశాల సృష్టికి ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అంకుర సంస్థ కోఆర్డినేటర్ ఖలీద్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# సి నారాయణరెడ్డి 93 వ జయంతి సభ



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 29 : తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ్ అవార్డు పొందిన విశ్వనాథ సత్య నారాయణ తరువాత రెండవ జ్ఞాన పీఠ్ అవార్డ్ పొంది తెలుగు భాష గొప్పతనాన్ని మరోసారి ప్రజ్వలింపజేసిన కవిసార్వభౌముడు డాక్టర్ సి నారాయణరెడ్డి అని ప్రజాకవి వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అన్నారు. బాపట్ల జమేదార్ పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో సోమవారం తేదీన జరిగిన సి నారాయణరెడ్డి 93 వ జయంతి సభకు ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. నారాయణ రెడ్డి గారు రచించిన విశ్వంభర కావ్యానికి 1988లో జ్ఞానపీఠ్ అవార్డు ప్రధానం చేయబడిందన్నారు. వారు పద్మశ్రీ ,పద్మభూషణ్, కళా ప్రపూర్ణ వంటి పురస్కారాలతో సత్కరింపబడ్డారని తెలియజేశారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ నారాయణరెడ్డి 1997లో రాజ్యసభ సభ్యునిగా ఆదర్శవంతంగా పదవీ బాధ్యతలు నిర్వహించారన్నారు. వారు తొలిసారిగా గులేబకావళి కథ చిత్రానికి పాటలు రచించారని అన్నారు . వారు దాదాపు 800ల చిత్రాలకు 3500 ల పైచిలుకు పాటలు రచించారని తెలియచేశారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ నారాయణ రెడ్డి గారు చరణ కింకిణులు ఘల్లుఘల్లుమన, శివరంజని నవరాగిణి మల్లియలారా మాలికలారా, నా దేశం భగవద్గీత, అనుబంధం ఆత్మీయత, అణువూ అణువున వెలసిన దేవా, మాయదారి చిన్నోడు, అన్నయ్య కలలే పండెను, అయ్యయ్యో బ్రహ్మయ్య వంటి నవరసభరిత పాటలు రచించి తెలుగు సినిమా సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పుచుకొన్నారని ప్రశంసించారు. ఈ సభలో మద్రి మాల్యాద్రి రావు కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి పువ్వాడ వెంకటేశ్వర్లు మస్తాన్ రెడ్డి కీర్తి వెంకయ్య తదితరులు నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ఏజీ గార్డెన్ ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ్ నాయక్
- కలెక్టరేట్ వద్ద ధర్నా



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 29 : ఏజీ గార్డెన్ ప్రజల సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ ఏజీ గార్డెన్ ప్రజలతో కలిసి కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ మాట్లాడుతూ ఏజీ గార్డెన్ కాలనీ ఏర్పాటు సంవత్సరాలు అవుతున్న. కాలనీలో దాదాపు 1600 కుటుంబాలు మూడు వేల ఎనిమిది వందల మంది జనాభా ఉన్నప్పటికీ కనీసం త్రాగడానికి నీరు పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ సెంటర్లు సీసీ రోడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోవడం నాటి నేటి ప్రభుత్వాల అసమర్థత కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిగల్లు నీటి పథకాన్ని ఏజీ గార్డెన్ ప్రజలకు అందజేయాలని . తక్షణమే ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి సెంటర్లను ఏర్పాటు చేయాలని సిసి రోడ్లు వీధి దీపాలు వేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే ఏజీ గార్డెన్ ప్రజలకు మున్సిపాలిటీలో కలపాలని.కానీ పక్షంలో ప్రత్యేక గ్రామపంచాయతీని కేటాయించాలని డిమాండ్ చేశారు. అనునిత్యం కూలీనాలీ వలసలకు వెళుతూ జీవనం సాగించేటువంటి ఏజీ గార్డెన్ ప్రజలకు ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు.

# మండల అధికారిపై ఏఎన్ఎంల మండిపాటు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 29 : చాట్ యాప్ గ్రూప్ లో మండల అధికారి ఏఎన్ఎం లను ఉద్దేశించి మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్ల పంపిణీ విధానంలో సూచనలు వారి క్రింది సిబ్బందికి తెలియజేయుచు, ఏఎన్ఎం ల యొక్క జాబ్ చాట్ ను కించపరిచే విధంగా ఏఎన్ఎం ల యొక్క మనోభావాలు దెబ్బతినే విధంగా" నాటకాలు వేయవద్దు" అనే అనుచిత వ్యాఖ్యలు చేసియున్నారు. సదరు విషయమై బాపట్ల నియోజకవర్గం ఏఎన్ఎం లు అందరూ కలిసి వారికి జరిగిన అవమానములు గురించి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ బాపట్ల వారికి వినతి పత్రమును సోమవారం ఎన్జీవో హెూమ్ లో అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. పైన జరిగిన విషయమును గురించి బాపట్ల ఏపీ ఎన్జీవో అసోసియేషన్ వారు పైచేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించుచున్నా మన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తెలియజేయుచున్నాము. కార్యక్రమంలో ఏఎన్ఎం పి. సంధ్యారాణి, సి హెచ్ సునీత, ఎం. విజయలక్ష్మి, జె. జయ శ్రీ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు పి. నాగేశ్వరరావుఅధ్యక్షులు, సెక్రటరీ. జి. ఇస్సాకు, ట్రెజరర్. పియువి సుబ్బరాయుడు, వైస్ ప్రెసిడెంట్. బి. ప్రసాదరావుపాల్గొన్నారు.

# జనసేనలో భారీ చేరికలు



రాయల్ జర్నిలిజం (వాల్మీకిపురం) జులై 29 : స్థానిక వాల్మీపురం లో జనసేన లో భారీ చేరికలు. పీలేరు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ శ్రీ బెజవాడ దినేష్ సమక్షంలో వాల్మీకిపురం నుంచి సుమారు 50 మందికి పైగా జనసేన పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీ గా జనసైనికులు హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమం లో బెజవాడ దినేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ లో చేరిన వారికీ శుభాకాంక్షలు తెలియజేసి, క్రియా శీలక సభ్యత్వం గురించి అవగాహన కల్పించారు అలాగే సభ్యత్వం నమోదు చేసిన వాలంటీర్స్ కి అభినందలు తెలియజేసారు. నియోజకవర్గం లో జనసేన నాయకులు కొత్తగా పార్టీ లో చేరిన వాళ్ళని కలుపుకుని కలసికట్టుగా పార్టీ బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేసారు. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనలమేరకు ప్రతీ ఒక్క జనసైనికుడు నీతి కి నిజాయితీ కి మారుపేరుగా నిలవాలని, అసాంఘిక కార్యక్రమాలకు జనసైనికులు దూరంగా ఉండాలని తెలియజేసారు. జనసేన పార్టీ లో చేరిన నాయకులు బాటసారి శ్రీనివాసులు, వాలిగిరి శంకరయ్య,కోసూరి కృష్ణ తేజ, సునీల్, రమేష్ ఉన్నారు. ఈ కార్యక్రమం లో వాల్మీకిపురం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సియంగారూ! నకిలీ హెల్త్ అసిస్టెంట్ ధృవపత్రాలు ఏరివేయండి

- బోగస్ సర్టిఫికేట్ల బాధితులారా ఏకంకండి!
- రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 29 : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో 2002 డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ రిక్రూట్మెంట్ ద్వారా నియామకం పొంది పనిచేస్తున్న మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మగ) ఉద్యోగుల నకిలీ ధృవపత్రలు ఏరివేయలని,అర్హులైన హెల్త్ అసిస్టెంట్లును రెగ్యులర్ చేయలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటన ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బోగస్ సర్టిఫికేట్లు ఏరివేతకు యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇటీవలే బోగస్ సర్టిఫికేట్లు మాఫియా ఆట కట్టించాలని, బోగస్ సర్టిఫికేట్లు ఏరివేతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనేటట్లు ఆదేశించాలని, విధులను విస్మరించిన ప్రభుత్వ ఆధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థకు పిర్యాదు చేసిన బాలుడుకి మద్దతుగా నిలబడదామని, బోగస్ సర్టిఫికేట్లు బాధితులంతా ఏకమైదామని,ఈ నెల 30 తేదీన ఉదయం 10 గంటలకు కర్నూలు జిల్లా కేంద్రంలో ఉన్న ఏపి లోకాయుక్త సంస్థ కార్యాలయానికి బాధితులంతా చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ రోజున బోగస్ సర్టిఫికేట్ బాధితులంతా కలిసి పోరాట ఉద్యమ కమిటీని ఏర్పాటు చేసుకోవడం, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవడం, న్యాయ పోరాటానికి కూడా తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ బోగస్ సర్టిఫికేట్లు ఏరివేత ఉద్యమానికి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు మౌనం వీడి మద్దతు ప్రకటించి బోగస్ సర్టిఫికేట్ల బాధితులకు అండగా నిలబడాలని, ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే నిరుద్యాగ సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం చర్యలు తీసుకోనేటట్లు డిమాండ్ చేయాలని ఆయన కోరారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 29 : ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "మీకోసం" (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంను ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల యొక్క ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 58 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ గారు, ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య గారు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు నా వంతు సేవలు అందిస్తా



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 29 : పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తున్న నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన నిర్మల్ కుమారును బాపట్ల తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు దుశ్శాలవతో పూల మొక్కతో ఘనంగా సన్మానించారు అనంతరం వచ్చిన వెంటనే తన ఆఫీసు గదికి పరిమితం కాకుండా ప్రతిరోజు వార్డులో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే విధంగా తమ సిబ్బందికి ఆదేశాలు ఇస్తూ పని చేపిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ ఉద్యోగంలో కష్టనష్టాలను ఒకేలా స్వీకరిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కమిషనర్ తో అన్నారు. మన విధి నిర్వహణలో ప్రణాళిక లక్ష్యంగా నా వంతుగా ప్రజలు అవసరాలు తీరుస్తూ బాపట్ల అభివృద్ధి కి కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆశయాలకు తగినట్టుగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆధ్వర్యంలో బాపట్ల ప్రజలకు ఏ కష్టం లేకుండా ఎల్లవేళలా మంచి నీటిని బాపట్ల ప్రజలకు అందుబాటులోకి తెస్తానని మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళ నాయకులు పల్లం సరోజినీ, చిన్నపాటి హైమావతి, కూచిపూడి ఝాన్సీరాణి, నాగభూషణ కుమారి, రజిని, నజ్మా, పద్మ, ఇందు, మస్తాన్ బి. తదితరులు పాల్గొన్నారు

# మినుము పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

## తెగుళ్ళు నివారణకు రైతులకు సూచనలు



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) జులై 29 : చెన్నూరు మండలం ముళ్ళపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన మినుము పంటను మండల వ్యవసాయ అధికారి.కె. శ్రీదేవి. అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్. సి ఇందిరా తెగుళ్లు సోకిన మినుము పంటను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి రైతులకు పలు సూచనలు చేశారు. పంటలో మచ్చల పురుగు ఉద్ధృతి ఉందని నివారణ కొరకు 35 రోజుల వయసు ఉన్న పంటకు ముందు జాగ్రత్తగా వేప నూనె ఐదు మిల్లీ. ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మొగ్గ పూత దశలో ఉన్నప్పుడు పిల్ల పురుగులు ఆశించే అవకాశం ఉందని వెంటనే పురుగు ఉన్న పూలు కాయలు చేతితో ఏరువేసి వాటిని



నాశనం చేయాలన్నారు. నివారణకు ద మోడీ కార్పో ఒక లీటర్ నీటితో ఏసి పెట్ లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు పొలం గట్ల వెంబడి కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. నివారణ చర్యలు చేపడితే అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వ్యవసాయ సిబ్బంది స్వర్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ నిండుగా ప్రసాదించాలి



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లె ) జూలై 29 : ఆదివారం అనంతపురం గంగమ్మ తల్లిని లక్కిరెడ్డిపల్లి మండల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ విజయ భాస్కర్ గంగమ్మ ఆలయ చైర్మన్ రెడ్డయ్య, లు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవాలని,రైతులకు పంట దిగుబడి బాగా రావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గంగమ్మ తల్లిని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ ప్రసాద్, దేవదాస్, బడుగు వాసుదేవుడు, మొదలగు వారు పాల్గొన్నారు. అనంతరం సిద్ధకవాండ్లపల్లెకు చెందిన డీలర్ రాంబశిరెడ్డి గంగమ్మ తల్లి మొక్కుబడి సందర్భముగా ఆలయ వద్ద ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నసంతర్పణ కార్యక్రమంలో ఆలయ ఈఓ ప్రసాద్ డీలర్ కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి, వెంకటరామరాజు, భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, గురుమూర్తి, నారద, రామాంజనేయులు, కృష్ణయ్య, రామచంద్రయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నా ఆరాధ్య దైవం



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జులై 29 : చింతామణి నుంచి తిరుమల కు మూడవ సారి పాదయాత్ర చేస్తున్న సత్యనారాయణ సింగ్ రాజపుత్ జనసేన మరియు జాతీయ జెండా భుజాన మోస్తూ సోమవారం వాల్మీకిపురం మండలం చింతపర్తి చేరుకోగా జనసేన నాయకులు ఆయనకి ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో సత్కరించి ఆయనతో పాటు అంబేద్కర్ విగ్రహం వరకు నడిచి మద్దతు తెలియజేసారు. సత్యనారాయణ సింగ్ రాజపుత్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సీఎం అయ్యేంతవరకు తన పాదయాత్ర కొనసాగిస్తారని, తుది శ్వాస లోపు పవన్ కళ్యాణ్ సీఎం అని వినాలని కోరుకుంటున్నాని, పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి కాదు శక్తి అని తెలియజేసారు. తనది కర్ణాటక అయినా తన అభిమానం చాటుకున్నారు. కర్ణాటక కాకుండా పవన్ కళ్యాణ్ ని ఆరాధించేవాళ్ళు ప్రపంచం మొత్తం ఉన్నారని, యువత మార్పు, సమాజం అభివృద్ధికి పవన్ కళ్యాణ్ సీఎం ఖచ్చితంగా అవసరం అని తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో చింతపర్తి జనసైనికులు బత్తల నవీన్, ప్రశాంత్, నాగ, పవన్ కళ్యాణ్, గెడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్యామల మాతంగి దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు ముక్కు పుడక సమర్పణ



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) జూలై 29 : మండలంలోని గోపవరం సమీపంలో కాశీపురం పుష్పగిరికి వెళ్లే రహదారిలో వెలసిన శ్రీ శ్యామల మాతాంగి దేవి అమ్మవారికి వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ ప్రధాన కార్యదర్శి గుమ్మల సాయి కుమార్ రెడ్డి, కుటుంబం తరుపున సోమవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు,అమ్మ వారి బంగారు ముక్కు పుడక (20000 రూ) లు సమర్పించినట్లు గుమ్మల్లా సాయికుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చెన్నూరులో సోమవారం మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకులు పోచం రెడ్డి నరేన్ రామాంజులరెడ్డి ఆదేశాల మేరకు శ్రీ శ్యామల మాతంగి దేవి ఆలయంలో తన తల్లిదండ్రులతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అలాగే అమ్మవారికి పట్టు వస్త్రాలు రెండున్నర తులం ముక్కుపుడక చేయించడం జరిగిందన్నారు. అలాగే ఆయన కుటుంబం ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆయన కుటుంబ మీద ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందన్నారు. శ్రీ శ్యామల మాతాంగి దేవి ఆశీస్సులతో అందరూ బాగుండాలన్న ఆశయంతో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు.

# పంచాయతీలలో సమస్యలపై జిల్లాస్థాయి కాల్ సెంటర్ ఏర్పాటు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 29 : అన్నమయ్య జిల్లా 30 మండలాల పరిధిలోని పంచాయితీలలో పారిశుధ్యం తాగునీటి సమస్యలు వీధిలైట్ల నిర్వహణ మరియు పంచాయతీలకు సంబంధించిన ఫిర్యాదులకు సంబంధించి జిల్లా స్థాయిలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి జిల్లాస్థాయి కాల్ సెంటర్ ఏర్పాటు ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని పంచాయితీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పంచాయతీల నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సమస్యలు, వీధిలైట్ల నిర్వహణ మరియు పంచాయతీలకు సంబంధించిన ఫిర్యాదులను కార్యాలయపు పని వేళలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటలలోపు మొబైల్ 8019214517కు ఫోన్ చేసి తెలపవచ్చునన్నారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామస్థాయిలో కూడా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. కాల్ సెంటర్ ద్వారా అందిన సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, డిపిఓ ధనలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో సత్వరం తాగునీటి సమస్య పరిష్కారం



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 29 : రామాపురం మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ లోని హరిజనవాడలో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నదంతో గ్రామస్తులు ఈ విషయాన్ని రవాణా , యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రత్యేక నిధులు తో ఆ గ్రామానికి ఆదివారం బోరు వేయించడం జరుగుతోందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు, డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హరిజనవాడ తాగునీటి కోసం ఏర్పాటుచేసిన బోరు వద్ద కొబ్బరికాయ కొట్టి బోర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు మంత్రి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా బోర్లు వేయించి నీటి ఎద్దడిని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు . తెదేపా అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి నియోజకవర్గానికి చెందిన మా సోదరుడు మంత్రిగా ఉండడంతో నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గ్రామాలను మౌలిఖ సదుపాయా లు, అభివృద్ధి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి గ్రామ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ కు వినతి

## మాలమహానాడు నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 29 : అన్నమయ్య జిల్లా పీలేరు మండలం గూడరేవుపల్లి పంచాయతీ లెక్కదాఖలా సర్వేనెంబర్ 200/3 లో విస్తీర్ణం 0.53 సెంట్లు అనాదీన ప్రభుత్వ భూమిని అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని ఈరోజు అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంగా జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు జిల్లా పరిపాలనాధికారి చామంచుల శ్రీధర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్బంగా మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పీలేరు మండలం నందు కొన్ని సంవత్సరములుగా ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత “ డాక్టర్” బి. ఆర్. అంబేడ్కర్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ప్రజా ప్రతినిధులకు,జిల్లా స్థాయి, మండల స్థాయి, అధికారులకు ఎన్నో మార్లు వినతి పత్రాలను సమర్పించడం జరిగింది ఈ నేపథ్యంలో వినతి పత్రాల మేరకు ఇదివరలో భవన నిర్మాణం కోసం అనువులేని చోట స్థలాన్ని కేటాయించారు ఐతే పీలేరు మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలో భాగంగా గూడరేవుపల్లి పంచాయతీ రెవిన్యూ లెక్కదాఖలా సర్వేనెంబర్ 200/3 లో విస్తీర్ణం 0.53 సెంట్ల అనాధీన భూమి కలదు కావున దయవుంచి పై కనబరిచిన సర్వేనెంబర్ విస్తీర్ణం మా అంబేడ్కర్ భవనం నిర్మాణనమునకు స్థలం మంజూరు చేయాలని కోరారు కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, పీలేరు మండల ఉపాధ్యక్షులు గుర్రం లోఖనాదం, మండల కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) జులై 29 : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొక్కరాయపల్లె నందు సోమవారం దాత మాజీ ఎంపీటీసీ వాసుదేవరెడ్డి శిక్షా సప్తహలో భాగంగా తిథి భోజనం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పిల్లలందరికీ మాంసాహార భోజనం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ-2 సునీత మాట్లాడుతూ, పేద పిల్లలకు ఒక రోజు రుచికరమైన ఆహారం అందించాలనే ప్రభుత్వ ఆదేశాలకు దాత వాసుదేవరెడ్డి తిథి భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డిని అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హేమలత, వీరనారాయణ, సిఆర్ఎంటి విజయమ్మ ,సూరి, లక్ష్మణ్, రవి ,గురయ్య సుగుణమ్మ , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5 వరకు పొడిగించిన జనసేన సభ్యత్వ నమోదు



రాయల్ జర్నలిజం ( చింతకొమ్మదిన్నె ) జులై 29: తమ జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆగస్ట 5 వతేదీ వరకు పొడిగించడం జరిగిందని ఆపార్టీ సీనియర్ నేత పులివెందుల నియోజకవర్గ నాయకులు దాసరి రవిశంకర్ తెలిపారు సోమవారం ఆయన కడపలో మీడియాతో మాట్లాడారు జన సైనికుల సంక్షేమమే ధ్యేయంగా ప్రారంభించిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజలనుంచి వస్తున్న స్పందన హర్షనీయమన్నారు.వర్షాల కారణంగా జులై 28 వతేదీతో గడువు ముగిసినప్పటికీ ఆగస్టు 5 వరకు పొడిగించడం పట్ల కార్యక ర్తలకు మరో అవకాశం కల్పించారని చెప్పారు కావున జనసైనికులు, వీర మహిళలు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని దాసరి రవిశంకర్ తెలిపారు.

# ప్రతి ఒక్కరికి గుర్తుచ్చే సంస్థ మానవత సంస్థ



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 29 : ఆపద సమయాలలో సహాయం కొరకు ప్రతి ఒక్కరికి గుర్తుచ్చే సంస్థ మానవత సంస్థ అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు టిడిపి యువనేత మండిపల్లి రాహుల్ రెడ్డిలు కొనియాడారు. మానవత నెలవారి సమావేశం లో వారు మాట్లాడుతూ ఫ్రీజర్ బాక్స్ వితరణ చేయలని తమను గతంలోనే లోకనాధ రెడ్డి కోరడం తోతన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మానవత సంస్థకు ఫ్రీజర్ బాక్స్ వితరణ చేయున్నట్లు వారు తెలిపారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో ఎలక్ట్రికల్ స్మశాన వాటిక కొరకు కావాల్సిన స్థలానికి కృషి చేస్తామన్నారు. హాజరైన వారిని ఘనంగా సన్మానించి మానవత మేమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమలో మానవత కుటుంబ సభ్యులు తోమున్సిపల్ కమీషనర్ వాసు బాబు ,యునియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, చార్మినార్ హొటల్ యజమాని సయ్యద్ ఫయాజ్, నరేష్, రెడ్డప్ప, శ్రీను, సూరి, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కాలేయ వ్యాధిపై అవగాహన-డాక్టర్ శ్రీవిద్య



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జులై 29 : ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం (కాలేయ)సందర్భంగా మండలం లోని చింతపర్తి పి. హెచ్.సి.వైద్యులు డాక్టర్ శ్రీవిద్య పర్యవేక్షణలో చింతపర్తి కోట వీధిలో ప్రజలకు కాలేయవ్యాధి పై అవగాహన హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ కల్పించారు. హెపటైటిస్ చాలా ప్రమాదకరమైన కాలేయ సంబంధిత వైరల్ అంటు వ్యాది, ఈవ్యాధి ఒక వైరస్ వల్ల వస్తుంది. ప్రపంచ హేపటైటిస్ డే సందర్భంగా వివరిస్తూ నాలుగు రకాలుగా చెప్పుకునే హెపటైటిస్ సుభ్రతలేని ఆహారం, నీటి వల్ల మరియు కలుషితమైన రక్తం ద్వారా వ్యాధి ఇతరులకు సోకి వీటిలో కొన్ని మందులతో నివారించబడతాయని, వ్యాధిగ్రస్తుని శరీరంలో రక్తము మరియు స్రావాలు మూత్రము వీర్యము ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతుందని, కావున నిర్మూలన దిశగా ఉచిత రక్తపరిక్షల ద్వారా నిర్ధారించుకొని చికిత్స పొంది 2030 నాటికి హెపటిటీస్ వ్యాధి రహిత సమాజానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం చేతుల శుభ్రత లోని ఆరు దశలను చేసి చూపించారు. వ్యాధి నియంత్రణలో భాగంగా శిశువులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో హెపటిటీస్ బి వాక్సిన్ ఇవ్వడం కూడా జరుగుతూ ఉందని వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,సి. హెచ్.ఓ.ఇందిర, ఆరోగ్య పర్యవేక్షకులు భానుభి,ఏఎన్ఎం హృదఈస్వరి, ఎమ్.ఎల్. హెచ్.పి.రమ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జమ్మూ ప్రాంతంలో 60 మందికి పైగా ఉగ్రవాదులు..సాయం చేస్తున్న దేశ ద్రోహులు వీరే!

న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లో ఇటీవలి కాలంలో ఉగ్రవాద దాడులు ఎక్కువయ్యాయి. ఉగ్రవాదులు ఆర్మీ సిబ్బందిపై దాడి చేసి దాక్కుంటున్న తీరు..స్థానికులపై అనుమానాన్ని రేకెత్తిస్తోంది.దాడులు జరుగుతున్న తీరు, ఆ తర్వాత ఉగ్రవాదులు దట్టమైన అడవుల్లో తలదాచుకోవడంలో స్థానిక ప్రజల సహకారం లేకుండా సాధ్యం కాదని ఆర్మీ అధికారులు భావిస్తున్నారు. ఇటీవల జమ్మూలో దీనికి సంబంధించి కొందరిని అరెస్టు చేశారు. దీనికి సంబంధించి పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. అందులో వారిద్దరూ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. వారిలో ఒకరు లైకత్ అలీ అలియాస్ పావు కాగా.. మరొకరు మూల్ రాజ్ అలియాస్ జంజు. వారిద్దరూ కథువా నివాసితులు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్ పంజాల్ ప్రాంతానికి చెందిన అలీ, రాజ్ లు.. నివసించే చోట సెల్‌ఫోన్, ఇంటర్నెట్ సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. జులై 8న 22 గర్వాలీ రైఫిల్స్‌కు చెందిన రెండు పెట్రోల్ ట్యాంక్‌లపై దాడి జరిగిన బద్నోటా పరిధికి సమీపంలో వారి గ్రామాలు ఉన్నాయి. ఇందులో ఐదుగురు జవాన్లు వీరమరణం పొందారు. ఈ ట్యాంకులు మాచెడి-కిండ్లీ-మల్హార్ రహదారిలోని మలుపు గుండా వెళుతుండగా.. ఉగ్రవాదులు ఎత్తైన ప్రదేశం నుంచి దాడి చేశారు. ఈ ప్రాంతం మాచెడి అటవీ ప్రాంతంలో వస్తుంది. ఇక్కడ ఉన్న దట్టమైన అడవులు, పర్వత మార్గాలు, గుహలు ఉగ్రవాదులు దాక్కోవడానికి సురక్షితంగా ఉంటాయి. డ్రోన్‌లు, హెలికాప్టర్లు, మిలటరీ డాగ్‌ల సాయంతో నిరంతరాయంగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఉగ్రవాదులను పూర్తిగా అదుపు చేయడంలో సైన్యం సఫలం కాలేదు.అలీ, రాజ్‌ల కంటే ముందే మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడంతో పాటు ఆహారం, వైఫై సౌకర్యాలు కల్పించిన షౌకల్ అలీ కూడా ఉన్నాడు. జులై 15న దోడా జిల్లాలోని దేసా అడవుల్లో ఉగ్రవాదుల దాడికి ముందు ఇదంతా చేశాడు. ఈ దాడిలో నలుగురు భారత జవాన్లు వీరమరణం పొందారు. దీనికి ముందు కూడా జూన్ 19న జమ్మూ పోలీసులు 45 ఏళ్ల హకమ్ డిని అరెస్టు చేశారు. జూన్ 9న రియాసి జిల్లాలో భక్తులతో వెళ్తున్న బస్సుపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు ఇతను సహకరించాడని ఆరోపణలు వచ్చాయి. అందుకు ప్రతిగా రూ.6000 లభించిందని, ఆ నగదుని అతడి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే.. స్థానిక ప్రజలు ఉగ్రవాదులకు సహాయం చేయడాన్ని నిరాకరిస్తున్నారు.భద్రతా బలగాల ప్రకారం.. ప్రస్తుతం జమ్మూ ప్రాంతంలో 60 మందికి పైగా విదేశీ ఉగ్రవాదులు చురుకుగా ఉన్నారు. వారు అడవిలో పోరాడటానికి శిక్షణ పొందారు. ఇది కాకుండా, అన్ని అధునాతన సాంకేతికతతో అమర్చబడి ఉంటాయి. ఇది శాటిలైట్ ఫోన్‌లు, థర్మల్ ఇమేజరీతో పాటు అమెరికన్ %వీ%-4 కార్బైన్‌ను కలిగి ఉంది. దాడులు జరిగిన సమయం, ఏకాంత ప్రాంతం, రాత్రి సమయం కూడా ఉగ్రవాదులకు పెద్ద ఎత్తున స్థానిక మద్దతు ఉన్న అనుమానాన్ని నిర్ధారిస్తుంది. జీపీఎస్ లేదా మరే ఇతర నావిగేషన్ సిస్టమ్‌ను ఉపయోగించకుండానే ఉగ్రవాదులు ఖచ్చితమైన ప్రదేశానికి చేరుకుంటున్నారని భద్రతా అధికారి ఒకరు తెలిపారు. ఆయా ప్రదేశాలపై పూర్తిగా అవగాహన ఉన్న వాళ్లు వారితో ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. భాంగ్రీ షూటౌట్ జరిగిన విధానం లేదా చటర్‌గల్లా పర్వత మార్గాన దాడి జరిగిన తీరు ఈ విషయాన్ని రుజువు చేసింది. ఉగ్రవాదులకు మద్దతివ్వవద్దని పోలీసులు స్థానికులను కూడా హెచ్చరించారు.

# అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసిన ముక్కా సాయి వికాస్ రెడ్డి , అరవ శ్రీధర్



రాయల్ జర్నలిజం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ లోనీ జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ ని మర్యాదపూర్వకంగా కలిసి, పలు ప్రజలు సమస్యలను తెలిపిన లిరైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి విక్ష్ రెడ్డి రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ కోడూరు ప్రజలు ఇసుక కొరతతో ఇబ్బంది పడుతున్నారని, స్టాక్ యార్డ్ నుంచి వినియోగదారులకు చేరడానికి ఎక్కువ దూరం అవుతుంది, తద్వారా ప్రజలకు ఆర్థిక భారం ఎక్కువ అవుతుందని తెలిపారు, వీలైనంత తొందరగా నారాయణ నెల్లూరు లో ఉండే ఇసుక రిచ్ లకు అనుమతి ఇవ్వాలని జాయింట్ కలెక్టరు కి తెలిపిన ముక్కాసాయి వికాస్ రెడ్డి

# మదనపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందించిన ఏబీవీపీ విద్యార్థులు

రామససముద్రం.జులై 29 రాయల్ జర్నలిజం:మండలంలోని ఏబీవీపీ విద్యార్థులు సోమవారం మదనపల్లి డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించారు. వివరాల మేరకు మదనపల్లి నుండి రామసముద్రంకు వచ్చే ఆర్టీసీ బస్సులు సమయానికి రాకుండా ఆలస్యంగా వస్తున్నాయని, కాలేజీ విద్యార్థులకు కళాశాలలకు వెళ్లడానికి ఆలస్యం అవుతున్నదని అన్నారు. సమయానికి బస్సు రాలేనందున వచ్చిన బస్సుకే ఎక్కువమంది విద్యార్థులు ప్రయాణించడం చేత విద్యార్థుల కొంతమంది .బస్ మెట్ల పై వేలాడుతూ ప్రమాదకరంగా వెళ్లే పరిస్థితి ఉంటున్నదని అన్నారు.కావున ఆర్టీసీ బస్సులు ఉదయం 6:30 కి,7:30కి,సాయంత్రం 4:30,5:00,6:00 కు బస్సులు వచ్చే విధంగా చూడాలన్నారు.వందలాది మంది విద్యార్థుల రోజు వారీ



సమస్యను దృష్టిలో వుంచుకుని సమస్య పరిష్కరించవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ గీత,రామసముద్రం ఏబీవీపీ ఉపాధ్యక్షులు ఎస్.నవీన్ చెంబకూర్,కార్యదర్శులు శ్రీను,కిరణ్,మోహన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు పథకం ప్రకారమే కాల్చేశారు

- ***గత ప్రభుత్వ బాధితులతో కలిసి పోరాడుతాం.సిపిఐ***
- ***అధికార పార్టీ జెండా కింద చేరుతున్న భూకబ్జాదారులు***
- ***22-A రికార్డులలో జరిగిన అవకతవకల వల్ల రికార్డులు కాల్చేశారు.***
- ***గత ప్రభుత్వ బాధితులతో ఆగస్టు 4 వ తేదీన సమావేశం నిర్వహిస్తాం.***
- ***ప్రభుత్వాలు మారిన కాంట్రాక్టర్లు మారలే: సిపిఐ జాతీయ కార్యదర్శి, నారాయణ***



మదనపల్లి రాయల్ జర్నలిజం :-మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు భూకబ్జాదారులు పథకం ప్రకారమే ప్రభుత్వ రికార్డులను తగలబెట్టారని సిపిఐ నారాయణ ఆరోపించారు. నేడు సిపిఐ నారాయణ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22-%ూ% రికార్డులలో జరిగిన అవకతవకల వల్లే రెవెన్యూ అధికారులు,భూకబ్జాదారులు కలిసి ప్రభుత్వ రికార్డులు పథకం ప్రకారమే తగలబెట్టారని,35/2023 ఆక్ట్ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయకుండా అప్పటి అధికార పార్టీ నాయకులు,వారి అనుచరులు కలిసి పేద ప్రజల దగ్గర బలవంతంగా డీకేటి భూములు లాక్కొని వాటిని ఖబ్జాదారుల పేరుపైన రిజిస్ట్రేషన్ చేసుకున్నారని,ప్రభుత్వం మారడంతో వారి చేసిన మోసాలు అరాచకాలు బయటపడతాయని రెవెన్యూ అధికారులు కబ్జాదారులు కలిసి మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు ఉద్దేశ పూర్వకంగానే తగలబెట్టారని అన్నారు.గతంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నప్పుడు ఇదేవిధంగా టూరిజం ఆఫీసులో రికార్డులు తగలబెట్టారని,ప్రభుత్వం మారిన ఇప్పటి వరకు దానిపైన చర్యలు తీసుకోలేదని,అదేవిధంగా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం విషయంలో జరగకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాల మారుతున్న కాంట్రాక్టర్లు మారలేదని,ఏ ప్రభుత్వం వచ్చినా కాంట్రాక్టర్లకు మద్దతుగా నిలబడుతున్నారని,దానివల్లే పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ బాధితులకు సిపిఐ అండగా నిలబడి పోరాటం చేస్తుందని, ఆగస్టు 4 తేదీన బాధితులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఈ ప్రాంతంలో గత ప్రభుత్వంలో సమస్యలు ఎదుర్కొన్న ప్రజలందరూ కూడా ఆగస్టు 4వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు,శివారెడ్డి, సమితి సభ్యులు విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ నియజకవర్గ నాయకులు రెడ్డి సాహెబ్, అమ్ ఆద్మీ నాయకులు సయ్యద్ రహీం,అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్,కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబ,మనోహర్ రెడ్డి, విశ్వనాథ్ నాయక్,మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె మురళి, రెడ్డి,మాధవ్,సూరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణోత్సవం

- ***భక్తులతో పోటెత్తిన శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయం***
- ***ఆలయ ఆవరణ వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమం***





రామసముద్రం.జూలై 29 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలో దిగువపేటలో వెలసి ఉన్న శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయం నందు ఆడికృత్తిక మహోత్సవాల్లో భాగంగా సోమవారం అంగరంగ వైభవంగా భక్తి కోటి నడుమ శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు ఉదయం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా ఆలయం వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవం తిలకించేందుకు మండల నలమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి గొప్ప విద్యుత్ దీపాలంకరణ చేసి భక్తులని పలువురిని ఆకట్టుకున్నారు. మంగళవారం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించబడనని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయ అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హార్శిలీహిల్స్ లో కారు బోల్తా - తప్పిన ముప్పు

రాయల్ జర్నలిజం : అన్నమయ్యా జిల్లా ఆంధ్రా ఊటీ ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్శిలీహిల్స్ నందు ఒక కారు బోల్తాపడింది.అందులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు.ఏఎస్ఐ బొజ్జ నాయక్ కథనం మేరకు వివరాలు.ఆదివారం సత్యసాయి జిల్లా,కదిరి నియోజకవర్గం,కొత్తచెరువుకు చెందిన వెడ్డింగ్ ఫోటోషూట్ నిమిత్తం హార్శిలీహిల్స్ కి వచ్చారు.ఫోటోషూట్ ముగించుకున్న అనంతరం తిరుగు ప్రయాణంలో కారు రివర్స్ చేసే క్రమంలో వివిస్సార్ రెస్టారెంట్,గాలిబండ సమీపంలో బోల్తా పడింది.అయితే కారులో ప్రయాణిస్తున్న వారు ప్రమాదంలో బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



# వైద్య కళాశాల నిర్మాణంపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 29 : వైద్య కళాశాల నిర్మాణంపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. వైద్య కళాశాల నిర్మాణంపై సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. నిజాంపట్నం హార్బర్, వాడరేవు హార్బర్, నిజాంపట్నం సెజ్, చేనేత పార్కు నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. వైద్య కళాశాల ద్వారా బాపట్ల జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు తలమానికగా ఉండేలా రూ.505 కోట్ల నిధులతో వైద్య కళాశాల మంజూరు అయ్యిందన్నారు. నాబార్డ్ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో నిర్మించేలా ఆమోదముద్ర లభించిందన్నారు. మొదటి దశలో రూ.297 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. అందులో నాబార్డు నుంచి రూ.252 కోట్లు నిధులు మంజూరు కాగా, రూ.45కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. 100 సీట్లతో వైద్య కళాశాల, 450 బెడ్లతో ఆసుపత్రి నిర్మించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. 51 ఎకరాలు వైద్య కళాశాలకు భూమి కేటాయించగా, నిర్మాణ పనులు 15 ఎకరాలలో జరుగుతున్నాయన్నారు. మెగా ఇంజనీరింగ్ వర్క్స్ ఏజెన్సీ ద్వారా నిర్మాణ పనులు జరుగుతుండగా 15% పనులు జరిగాయన్నారు. ప్రస్తుతం రూ.70 కోట్ల విలువైన నిర్మాణ పనులు జరిగాయని, రూ.20 కోట్ల వరకు బిల్లులు చెల్లింపులు జరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పనులు జరుగుతున్నాయన్నారు. భావితరాలకు ఉపయోగపడేలా వైద్య కళాశాల, వైద్య ఆసుపత్రి నిర్మిస్తున్న విషయాలను ఆయన గుర్తు చేశారు. సమగ్ర నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఈ సమావేశంలో ఏపీఎంఐడిసి ఈఇ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ శేషుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు గేట్లు ఎత్తితే వైసీపీలో ఎవ్వరూ ఉండరు.. ఆ హత్య ఇల్లీగల్ అఫైర్ వల్లే జరిగింది: మంత్రి ఫరూక్

అమరావతి : ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తలచుకుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ ఖతమ్ అని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ హెచ్చరించారు.చంద్రబాబు తలుచుకుంటే వైసీపీ ఎమ్మెల్యేలు ఎవ్వరూ పార్టీలో ఉండరు అని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి ఫరూక్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు తలుచుకుంటే వైసీపీ ఎమ్మెల్యేలు ఎవ్వరూ పార్టీలో ఉండరంటూ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు దెబ్బకు వైసీపీ కుదేలవ్వడంతోపాటు జగన్ ఒంటరివాడవుతాడని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ హెచ్చరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఇప్పటికే పక్కచూపులు చూస్తున్నారని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడించారు.

### దమ్ముంటే బయటపెట్టు

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ శాడిజాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలు సైతం భరించలేకున్నారని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. అందుకే వీలైనంత త్వరగా వైసీపీని వదిలి వెళ్లిపోవాలని తీర్మానించుకున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంలో వినుకొండలో వైసీపీ నేత రషీద్ హత్యపై కీలక వ్యాఖ్యలు చేశారు. వివాహేతర సంబంధం వల్లనే రౌడీ షీటర్ రషీద్ హత్యకు గురయ్యాడని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 36 మంది హత్యకు గురైనట్లు జగన్ అసత్యాలు చెప్తున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్‌కు దమ్ముంటే హత్యకు గురైన వారి పేర్లను, ఎఫ్ఐఆర్‌లను బయటపెట్టాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సవాల్ విసిరారు.

### మైనారిటీలకు టెట్ ఫ్రీ కోచింగ్

ఇదిలా ఉంటే రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. టెట్ పరీక్ష కోసం మైనార్టీ సంక్షేమ శాఖ, ఏపీ ప్రభుత్వ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ఇటీవలే వెల్లడించారు. రాష్ట్రంలోని ముస్లిం, క్రిస్టియన్(బీసీ-సీ), సిక్కులు, బుద్ధులు, జైనులు తదితర మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఏపీ- టెట్ 2024 కు ఈ అవకాశాన్ని కల్పిస్తూ ఉర్దూ, తెలుగు మీడియంలో శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు.ఈ శిక్షణ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం ) మైనార్టీ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం కోసం రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి ఎన్ఎండీ ఫరూక్ స్పష్టం చేశారు.

### 19 కేంద్రాల్లో శిక్షణ

మైనారిటీ విద్యార్థులకు టెట్ లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు జిల్లాల వారీగా 19 కేంద్రాల వివరాలు సీఈడిఎం ప్రధాన కార్యాలయం(విజయవాడ), ఆర్‌సీఈడీఎం ఏఎం కాలేజ్ (గుంటూరు), ఉస్మానియా కాలేజ్ (కర్నూల్),ఆర్ సిఈడిఎం ఆంధ్ర యూనివర్సిటీ పీజీ సెంటర్ (విశాఖపట్నం), ఆర్కే బ్రిలియంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ(గుంటూరు), జోయా కోచింగ్ సెంటర్(నంద్యాల),సీఈడీఎం స్టడీ సెంటర్ (కదిరి), గవర్నమెంట్ యుహెచ్ స్కూల్(రాయదుర్గం), కుట్టి ఎడ్యుకేషనల్ సొసైటీ(అనంతపురం), ఎంయుహెచ్ స్కూల్ (మదనపల్లె), శ్రీ వెంకటేశ్వర కోచింగ్ సెంటర్ (తిరుపతి), శ్రీ విద్యా కోచింగ్ సెంటర్ (తిరుపతి), డజలింగ్ టాలెంట్ అకాడమీ,మున్సిపల్ ఉర్దూ హై స్కూల్ (పొద్దుటూరు), ఆజాద్ కోచింగ్ సెంటర్ (రాయచోటి),గవర్నమెంట్ హై స్కూల్ (కంభం), భావపురి విద్యాసంస్థలు (బాపట్ల),నోబుల్ కాలేజ్ (మచిలీపట్నం), వెంకట సాయి అకాడమీ (కడప)లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులు పోటీ పరీక్షలకు ఎటువంటి ఉచిత శిక్షణకు నోచుకోలేదని....కూటమి ప్రభుత్వం ఇకనుండి ప్రతి పేద విద్యార్థికి,ప్రతి పోటీ పరీక్షకు ఉచిత శిక్షణ కల్పించి కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందే విధంగా చేసి..ధనిక విద్యార్థులతో ధీటుగా పోటీపడి విజయం సాధించే విధంగా మైనారిటీ విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందిస్తామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని టెట్ కు హాజరయ్యే మైనారిటీ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కోరారు.

# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 29 : జిల్లా ప్రజలందరిలో దేశభక్తి భావాలు రేకెత్తించేలా పండుగ వాతావరణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పెద్దఎత్తున చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కనువిందు చేసే రీతిలో నిర్వహించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. వేదికను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. దేశభక్తి ఉట్టిపడేలా పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా, అందరిని ఆకట్టుకునేలా ఉండాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధిపై సందేశ బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. స్వాతంత్ర్య




సమరయోధులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేర్వేరుగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓకు సూచించారు. త్రాగునీరు ఏర్పాటు, పారిశుధ్యంకు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యంత ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీకి జాబితాను సిద్ధం చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా ఫారెస్ట్ అధికారి శుభమ్, డిఆర్ఓ సత్యనారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో టేకు దొంగలు..



మణుగూరు : మణుగూరు మండలం రామానుజవరం – కొండాయిగూడెం వద్ద ఉన్న గోదావరిలో అక్రమార్కులు పుష్ప సినిమాను గుర్తు చేస్తున్నారు. వర్షాకాలం ముందు అడవిలో భారీ టేకు మొద్దులను నరికి గోదావరి చుట్టు ప్రక్కల ఇసుకలో పాతి పెట్టారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. వర్షాకాలం మొదలు కాకాగానే అక్రమార్కులు పాతి పెట్టిన టేకు మొద్దులు వరదకు గోదావరిలో కొట్టుకు వస్తున్నాయి. దీంతో అక్రమార్కులు గోదావరిలో పడవల సహాయంతో టేకుమొద్దులను అందుకొని ఒడ్డుకు చేర్చుతున్నారు. అక్రమార్కులు పడవలు వేసుకొని గోదావరి చుట్టూ తిరుగుతూ కనిపించిన టేకు మొద్దులను అందుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందలకుపైగా టేకు మొద్దులు కొట్టుకురావడం గమనార్హం. అక్రమార్కులు భారీ టేకు మొద్దులను నరికి గోదావరి చుట్టుపక్కల పాతి పెట్టినప్పుడు అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఏం చేశారని పలువురు విమర్శలు కురిపిస్తున్నారు. అధికారులు – టేకు దొంగలు చేతులు కలపడంతోనే లక్షల రూపాయల సరుకు దొంగలపాలు అవుతుందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అధికారులకే తెలిసే టేకు దందా జరుగుతోందని పలువురు వాపోతున్నారు.

**పడవల ద్వారా ఒడ్డుకు చేర్చుతున్న రియల్ పుష్ప టీమ్...**

అడవి సంపదను కాపాడవలసిన అటవీ అధికారులే అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారు. దీంతో అక్రమార్కుల ఆదాయం మూడు పువ్వులు, ఆరు కాయలు అన్న చందంగా సాఫీగా సాగుతోంది. అక్రమార్కులు ప్లాన్ ప్రకారం వర్షాకాలం ముందే కొన్ని వందల టేకు చెట్లను కొంతమంది అధికారుల సహాయంతోనే నరికి గోదావరి ఇసుక రీచ్ లో పాతి పెడుతున్నారు. గోదావరి పెరిగే సమయాన్ని అదను చూసుకొని పడవల సహాయంతో గోదావరిలో కొట్టుకువస్తున్న టేకు మొద్దులను అందినకాడికి అందుకుంటున్నారు. అందుకున్న టేకు భారీ మొద్దులను గుట్టుచ్చప్పుడు కాకుండా అక్రమార్కులు తమ గృహాలకు తరలిస్తున్నారు. అంత సర్దుమణిగిన తర్వాత గృహ అవసర వస్తువులను తయారుచేసి కొన్ని లక్షల రూపాయలకు అమ్ముతున్నారు. దీంట్లో అటవీ అధికారులు 10 శాతం వాటా ఉందనే ఆరోపణలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. ప్రతి ఏటా గోదావరిలో ఫారెస్ట్ అధికారుల కనుసన్నల్లోనే టేకుదందా జరుగుతుందని చుట్టూ ప్రక్కల అంటున్నారు. ఏది ఏమైనా పుష్ప టీమ్ ను కాపాడేదే కొంతమంది అటవీశాఖ అధికారులేనని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి టేకు దొంగలను అడ్డుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సిందే.

# నర్సు ప్రాణం తీసిన వాటర్‌హీటర్



హైదరాబాద్: స్నానం కోసం వాటర్ హీటర్ పెట్టే క్రమంలో కరెంట్ షాక్ తో నర్సు దుర్మరణం చెందిన సంఘటన హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సౌమ్య(20) అనే యువతి వాసవీ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తూ ఖైరతాబాద్‌లో ఉంటుంది. సౌమ్య శుక్రవారం సాయంత్రి డ్యూటీ వెళ్లాల్సి ఉండగా రాకపోవడంతో ఆమెను స్నేహితుడు ప్రశాంత్ ఫోన్ చేశాడు. ఆమె లిఫ్ట్ చేయకపోవడంతో రాత్రి ఎనిమిది గంటల సమయంలో ఆమె ఉండే రూమ్‌కు వెళ్లాడు. తలుపులు తెరిచి చూడా బాత్రూమ్ ఆమె అచేతనంగా పడిఉంది. వెంటనే అతడు హీటర్ స్విచ్ ఆఫ్ చేసి స్థానికుల సహాయంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు తెలిపారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంపై కాలిన గాయాలు ఉండడంతో షార్ట్ సర్క్యూట్‌తోనే చనిపోయి ఉంటుందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలు కరీంనగర్ కు చెందిన యువతిగా గుర్తించారు.

# మహిళలకు అదిరిపోయే న్యూస్.. తగ్గిన బంగారం ధర.. సోమవారం తులం ఎంతంటే?



అమరావతి : బంగారాన్ని కేవలం ఆభరణంగానే కాకుండా పెట్టుబడిగా చాలామంది భావిస్తుంటారు. అందుకే ప్రతిరోజూ బంగారం ధరపై ఎక్కువమంది ఆసక్తి చూపిస్తుంటారు. అయితే, గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధర ఒక్కసారిగా తగ్గుముఖం పడుతోంది. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత తులం బంగారం ధర రూ. 10 వేల వరకు తగ్గడంతో బంగారం కొనే వాళ్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ క్రమంలో బంగారం కొనుగోలు చేసేందుకు ఇదే సరైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. సోమవారం బంగారం ధరలో స్వల్ప తగ్గుదల కనిపించింది. అయితే రానున్న రోజుల్లో బంగారం ధర మరింత తగ్గే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ల ధర రూ. 65 వేలకు చేరొచ్చని చెబుతున్నారు. మరి సోమవారం దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం. దేశరాజధాని న్యూఢిల్లీలో ఆదివారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 63,390లు ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 69,140ల వద్ద కొనసాగుతోంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 63,240లు ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 68,990గా నమోదైంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 64,640కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 70,520 వద్ద కొనసాగుతోంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 63,240కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 68,990 వద్ద కొనసాగుతోంది.

**తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే..**

హైదరాబాద్‌లో ఆదివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 63,240గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 68,990 వద్ద కొనసాగుతోంది. అలాగే విజయవాడతో పాటు, విశాఖపట్నంలోనూ 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 63,240, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 68,990గా నమోదైంది.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

ఆదివారం వెండి ధరల్లోనూ ఎలాంటి మార్పు కనిపించలేదు. దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు ముంబయి, పుణెలో కిలో వెండి ధర రూ. 84,400కి చేరింది. అలాగే చెన్నై, హైదరాబాద్, కేరళ, విజయవాడ, విశాఖలో అత్యధికంగా కిలో వెండి ధర రూ. 88,900ల వద్ద కొనసాగుతోంది.

# ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత రాజీనామా ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి వర్సెస్ తెలుగుదేశం పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం జరుగుతూనే ఉంది. ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకుంటూనే ఉన్నారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత%ా% వైసిపి ఫైర్ బ్రాండ్ నేతలపై కేసులు నమోదు కావడం జరుగుతుంది. ఎవరైతే తెలుగుదేశం నేతలను ఇబ్బంది పెట్టారో వారిని%ా% ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం టార్గెట్ చేస్తోంది. అయితే చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీలో పరిస్థితులు విచిత్రంగా తయారయ్యాయి. లా అండ్ ఆర్డర్ మొత్తం చేతులు దాటేసింది. రోజుకో హత్య అలాగే అత్యాచారం సంఘటనలు జరుగుతున్నాయి. ఏపీ హోం మంత్రిగా అనిత బాధ్యతలు తీసుకున్న తర్వాత ఈ సంఘటనలు ఎక్కువయ్యాయని వైసీపీ చెబుతోంది. ఈ నేపథ్యంలోనే ఏపీ హోం మంత్రి అనిత పై వివాదాస్పద పోస్ట్ పెట్టారు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి. ఏపీలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందని మండిపడ్డారు. ఏపీ హోం మంత్రి అనిత మాటలు కోటలు దాటుతున్న చేతులు మాత్రం గడప దాటడం లేదని ఫైర్ అయ్యారు. బొల్లి మాటలతో కాలక్షేపం చేయడం కారణంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భయం గుప్పెట్లోకి వెళ్లిందని మండిపడ్డారు. బయటకు వస్తే ఏమవుతుందో తెలియని ఈ దారుణ పరిస్థితిలో ఏపీలో దీనికి అనిత కారణమని వెల్లడించారు.

# నేను రాజీనామా చేయాలా ?.. సీఎం సిద్ధరామయ్యపై ఆర్థికమంత్రి నిర్మల ఫైర్





న్యూఢిల్లీ : కర్ణాటకలో జరిగిన మహర్షి వాల్మీకి కార్పొరేషన్ స్కాంకు బాధ్యత వహిస్తూ సీఎం సిద్ధరామయ్య రాజీనామా చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిమాండ్ చేశారు. ఈ కుంభకోణానికి పాల్పడిన బ్యాంకు అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమె సిద్ధరామయ్యను ప్రశ్నించారు. ఆదివారం బెంగళూరులోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ పార్టీ తరుచూ 'న్యాయ్'(జస్టిస్) గురించి మాట్లాడుతోంది.. వాల్మీకి సామాజిక వర్గానికి కేటాయించాల్సిన రూ. 88 కోట్ల నిధులను అక్రమంగా దారి మళ్లించడాన్నే 'న్యాయ్' అని భావించాలా ?" అని ఆమె ప్రశ్నను సంధించారు. "వాల్మీకి కార్పొరేషన్ నిధులను దారిమళ్లించే క్రమంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ఓ జాతీయ బ్యాంకు అధికారులు సహాయ సహకారాలను అందించారు. వారిని కాపాడేందుకే మొత్తం వ్యవహారాన్ని సీఎం సిద్ధరామయ్య కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టేస్తున్నారు. ఈక్రమంలోనే నన్ను రాజీనామా చేయమని అడుగుతున్నారు" అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సీఎం స్థాయిలో ఉన్న సిద్ధరామయ్య ఈవిధంగా బాధ్యతారహితంగా మాట్లాడటం సరికాదన్నారు. ముందుగా ఈ స్కాంలో భాగస్తులైన బ్యాంకు అధికారులను అరెస్టు చేయించి.. ఆ తర్వాత తన రాజీనామా గురించి మాట్లాడాలని సీఎం సిద్ధరామయ్యకు ఆమె హితవు పలికారు. "ఈ స్కాం వ్యవహారంలో ఓ కీలకమైన కర్ణాటక మంత్రి ఇంకా రాజీనామా చేయలేదు. వాల్మీకి కార్పొరేషన్‌కు చెందిన రూ. 88 కోట్ల నిధుల్లో చాలా భాగం ప్రైవేటు అకౌంట్లలోకి వెళ్లాయనే అభియోగాలు ఉన్నాయి. అసలు నిజాలను నిగ్గుతేల్చాలి" అని నిర్మల డిమాండ్ చేశారు.

# అమెరికాలో భారతీయ పిల్లలకు కష్టాలు.. 21 ఏళ్లు నిండితే వెళ్లిపోవాలంటున్న అగ్రరాజ్యం!



అమరావతి : అగ్రరాజ్యం అమెరికాలో స్థిర పడిన భారతీయుల పిల్లలపై దేశం వీడాల్సిన కత్తి వేలాడుతోంది. ఊహ తెలియని వయసులో కొందరు అక్కడికి తల్లిదండ్రులతో వెళ్లగా, కొందరు అక్కడకు వెళ్లాక పుట్టారు. ఇలాంటి వాళ్లు అమెరికాలో 2.5 లక్షల మంది వరకు ఉన్నారు. అక్కడే పెరిగారు. చదువుకున్నారు. కొంత మందికి ఉద్యోగాలూ వచ్చాయి. కానీ ఇప్పుడు ఉన్నట్లుండి దేశం వీడాల్సిన పరిస్థితి నెలకొంది. 21 ఏళ్లు నిండిన భారతీయుల పిల్లలు దేశం వీడాలని బైడెన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇన్నాళ్లు తమదే అనుకున్న అమెరికాను అక్కడే ఉన్న తల్లిదండ్రులను, బంధువులను విడిచి తిరిగి ఇండియాకు రావాల్సిన పరిస్థితి తలెత్తింది. జనాభా పెరుగుదల, అక్కడి వారికి దక్కాల్సిన ఉద్యోగాలను భారతీయ పిల్లలు సాధించడం వంటి కారణాలతో అమెరికా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. ఈ మేరకు హెచ్1బి వీసాపై అమెరికాలో ఉంటున్న ఉద్యోగుల పిల్లలకు హెచ్4 వీసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది పిల్లలకు 21 ఏళ్లు వచ్చేవరకూ ఉపయోగపడుతుంది. తర్వాత వాళ్లు దేశం వీడాల్సిందే. అక్కడే ఉండాలంటే స్టూడెంట్ వీసా సాధించాలి లేదంటే కొత్త తాత్కాలిక స్థితికి మారాలి. అదీ కాకుంటే భారత్‌కు తిరిగి వచ్చేయాలి.

**వీరంతా ఎవరు..:** జెఫ్రేనాకు ఏడేళ్ల వయసున్నప్పుడు%ా% తల్లిదండ్రులు భారత్ నుంచి ఉద్యోగం కోసం అమెరికాకు వెళ్లారు. తల్లిదండ్రులపై ఆధారపడ్డ బిడ్డగా ఆమె హెచ్–4 (డిపెండెంట్) వీసాపై వెళ్లింది. హెచ్–1బీ వీసాపై ఉన్న ఆమె తల్లిదండ్రులు%ా% అమెరికాలో శాశ్వత నివాసం (గ్రీన్‌కార్డు) కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ అదింకా పెండింగ్‌లోనే ఉంది. ఇంతలో జెఫ్రేనాకు 21 ఏళ్లు నిండాయి. అమె ఇప్పుడు బలవంతంగా అమెరికాను వదిలి భారత్కు వెళ్లాల్సిన పరిస్థితి. తల్లిదండ్రులతో చిన్న పిల్లాడిగా వెళ్లిన రోషన్ అమెరికాలోనే పెరిగాడు. అక్కడే చదువుకున్నాడు. ఇటీవలే 21 ఏళ్లు నిండాయి. తల్లిదండ్రులింకా హెచ్–1బీ వీసాలపైనే ఉన్నారు. దీంతో ఎలా ఉంటుందో తెలియని భారత్‌కు తిరిగి వచ్చి బంధువులవద్ద ఉంటున్నాడు. 8 ఏళ్ల వయసులో తల్లితండ్రులతో కలసి టెక్సాస్ వచ్చిన ప్రణీత అమెరికన్ సెమీకండక్టర్ కంపెనీలో క్లౌడ్ ఇంజినీరుగా పని చేస్తోంది. 15 ఏళ్ల తర్వాత ఆమె అమెరికా నివాసం ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది.

**ఎందుకంటే..:** ఉద్యోగాల మీద అమెరికా వచ్చే తల్లిదండ్రుల వెంట వారి పిల్లల్ని (నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా కేటగిరీలో తాత్కాలికంగా) అనుమతిస్తారు. పిల్లలకు 21 ఏళ్లు నిండేలోపు తల్లిదండ్రులకు గ్రీన్‌కార్డు వస్తే వారికి శాశ్వత నివాసం దొరికినట్లే అలాకాకుండా 21 ఏళ్లు నిండేలోపు గ్రీన్‌కార్డు రాకుంటే వారి తాత్కాలిక డిపెండెంట్ వీసా హోదా రద్దవుతుంది. దీన్నే 'ఏజ్ ఔట్' అంటారు. వారి పేరు తల్లిదండ్రుల గ్రీన్‌కార్డు దరఖాస్తు నుంచి తొలగిపోతుంది. ఫలితంగా అమెరికా నుంచి పంపించేస్తారు. లేదంటే అక్కడే ఉండటానికి మరోరకం తాత్కాలిక వీసాలకు దరఖాస్తు చేసుకోవాలి. అందుకు వీలు లేకుంటే అమెరికాను వదిలి వెళ్లాల్సిందే. అమెరికా పౌరసత్వ, ఇమిగ్రేషన్ సేవల గణాంకాల ప్రకారం గత నవంబరు నాటికి 10 లక్షల మందికి పైగా భారతీయులు.. గ్రీన్ కార్డు అనుమతి కోసం ఎదురు చూస్తున్నారు.

# ఏపీలో ఇల్లు కట్టుకోవాలనుకునేవారికి ప్రభుత్వం నుంచి రూ.4లక్షలు సాయం...



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇల్లు నిర్మించుకోవాల నుకునే వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీపికబురు చెప్పాయి. ఇకపై ఏపీలో ఇల్లు నిర్మించుకునేవారికి నాలుగు లక్షల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సాయం అందించనుంది. 2024–25 నుంచి అమలుచేయనున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పట్టణ) 2.0 పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను సవరించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటా నిధుల్ని కేటాయించాల్సిందేనని కేంద్రం తేల్చి చెప్పేసింది. ఈ నేపథ్యంలో పథకానికి సంబంధించిన డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్‌ను ఎన్నికల ముందే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసింది. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం ఈ పథకం కింద కొత్తగా ఎంపిక చేసే లబ్ధిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 4లక్షలు అందించనుంది. ఈ నాలుగు లక్షలలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 2.50 లక్షలు కాగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 1.50 లక్షలుగా డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్‌లో పొందుపరించింది.

**ఒక్కో ఇంటికి రూ. 4 లక్షలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ఇళ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోకస్ పెట్టారు. ఇకపై రాష్ట్రంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఖరారు చేయనుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 2.50 లక్షలు...రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష 50 వేలు ఇవ్వాల్సి ంది. PMAY-U 2.0 పథకం డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్‌ను సవరించింది. కొత్తగా ఎంపిక చేసే లబ్ధిదారులకు మాత్రమే ఈ గైడ్ లైన్స్ వర్తించను న్నాయి. మరోవైపు ఉపాధి హామీ పథకం కింద మరో రూ. 30వేలు అందనంగా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 29న మధ్యాహ్నం గృహనిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహిం చనున్నారు. ఈ సమీక్షలో అధికారులు ఇదే విషయాన్ని నివేదించారు.

**సొంతింటికల సాకారం చేస్తున్న కేంద్రం**

ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనే కలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. భారతదేశ ప్రధానిగా మోడి హయాంలో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 3 కోట్ల ఇళ్లను నిర్మించింది. తాజాగా రాబోయే ఐదేళ్లలో మరో 3 కోట్ల ఇళ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇటీవలే కేంద్రఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. వీటిలో అర్బన్‌లోని పేదలకు కోటి ఇళ్లు నిర్మిస్తారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి సంస్థల్లోని పేదలకూ ఈ పథకం వర్తించనుంది. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన కింద రాబోయే ఐదేళ్లలో మూడుకోట్ల ఇల్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. మధ్యతరగతి వారి కోసం ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తామని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగా జిల్లాలు, బ్లాక్‌ల అభివృద్ధి కోసం రాష్ట్రాలతో కలిసి పనిచేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. బస్తీలు, అద్దె ఇళ్లలో ఉండేవారి సొంత ఇంటి కలను త్వరలోనే నిజం చేయబోతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో స్పష్టం చేశారు. ఇకపై ప్రతీ ఒక్కరికీ ఇళ్లు, ప్రతి ఇంటికి నీరు, అందరికీ విద్యుత్, అందరికీ వంటగ్యాస్, అందరికీ బ్యాంకు ఖాతాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యక్తి లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. తమ ప్రభుత్వం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వెల్లడించారు.

**రూరల్ ప్రాంతాల్లో అర్హులు ఎవరు?**

గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకానికి అర్హత పొందేందుకు వైట్ రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నారు. లబ్ధిదారుడి కుటుంబానికి వైట్ రేషన్ కార్డ్ ఉండాలి. లబ్దిదారుకు ఏపీలో ఎక్కడా సొంత ఇల్లు, ఇంటి స్థలం ఉండకూడదు. లబ్దిదారునకు 2.5 సెంట్ల వెట్ లాండ్ లేదా.. 5 సెంట్ల డ్రై లాండ్ ఉన్నవాళ్లు కూడా అర్హత ఉంది. లబ్దిదారు ఇతర ఏ రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్‌లో లబ్దిదారు అయి ఉండకూడదు.

**అర్బన్ ఏరియాలో అర్హులు ఎవరు?**

అర్బన్ ప్రాంతంలోని లబ్దిదారుకు ఏపీలో ఎక్కడా సొంత ఇల్లు, ఇంటి స్థలం ఉండకూడదు. లబ్దిదారు ఇతర ఏ రాష్ట్రం లేదా కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్‌లో లబ్దిదారు అయి ఉండకూడదు. లబ్దిదారు సంవత్సర ఆదాయం రూ. 3లక్షలు లేదా అంతకుమించి దాటకూడదు. అలాగే లబ్దిదారుకు 2.5 సెంట్ల వెట్ లాండ్ లేదా.. 5 సెంట్ల డ్రై లాండ్ ఉన్నప్పటికీ అర్హత పొందొచ్చు.


**ఈ డాక్యుమెంట్స్ తప్పనిసరి**

ఇదిలా ఉంటే లబ్దిదారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, అడ్రెస్ ప్రూఫ్, వైట్ రేషన్ కార్డు, నో హౌస్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్‌లు తప్పనిసరిగా కలిగి ఉండాలి.

**అప్లై చేసుకునే అవకాశం**

ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఇల్లు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్‌ను సంప్రదించాల్సి ఉంది. లేదా హెల్ప్ లైన్ నంబర్ 1902కి కాల్ చేసి వివరాలు అడగొచ్చు. లేదా helpdesk.apshcl@apcfss.in కి ఈమెయిల్ పంపవచ్చు.

# Who is lieutenant general Upendra Dwivedi, new Indian Army chief? Top 5 achievements



Lieutenant general Upendra Dwivedi will be the next chief of the army staff succeeding incumbent General Manoj Pande, the Centre announced on Tuesday night.Lieutenant general Upendra Dwivedi, who has vast operational experience along the frontiers with China and Pakistan, is currently serving as vice chief of the army staff. General Manoj Pande will retire on June 30.Last month, the government had extended General Pande's tenure by one month, six days before his superannuation on May 31."The government has appointed Lt Gen Upendra Dwivedi, presently serving as Vice Chief of the Army Staff, as the next Chief of the Army Staff with effect from the afternoon of June 30," the defence ministry said.Who is lieutenant general Upendra Dwivedi? Top 5 achievementsLieutenant general Upendra Dwivedi has been decorated with the Param Vishisht Seva Medal, Ati Vishisht Seva Medal and three GOC-in-C Commendation Cards.As the Northern Army commander, Lt Gen Upendra Dwivedi offered strategic guidance and operational oversight for planning and executing sustained operations along the northern and western borders. He also orchestrated dynamic counter-terrorism operations in Jammu and Kashmir, officials told news agency PTI.They said during this period, Upendra Dwivedi was actively engaged in the ongoing negotiations with China to resolve the vexed border issue.He was also involved in modernising and equipping the largest Indian Army command, where he steered the induction of indigenous equipment as part of Atmanirbhar Bharat (self-reliant India).During his long and distinguished service spanning nearly 40 years, he has served in a variety of command, staff, instructional and foreign appointments. The command appointments of Dwivedi include command of regiment (18 Jammu and Kashmir Rifles), Brigade (26 Sector Assam Rifles), Inspector General, Assam Rifles (East) and 9 Corps.Upendra Dwivedi's education background Born on July 1, 1964, Dwivedi is an alumnus of Sainik School, Rewa, and was commissioned into the 18 Jammu and Kashmir Rifles of the Indian Army on December 15, 1984. He commanded the unit later.Dwivedi is an alumnus of the National Defence College and US Army War College. He has also undergone courses at the Defence Services Staff College, Wellington and Army War College, Mhow.The officer has an M Phil in defence and management studies and two Masters' Degrees in Strategic Studies and Military Science.

# Delhi man shot dead on Jammu bus was trying to warn others of terror attack



New Delhi: Unfazed by shots being fired, 21-year-old Saurav Gupta, who was on the bus in Jammu that came under a terror attack, took it upon himself to raise an alarm but was felled by a bullet just then which pierced the back of his neck.Saurav was among the nine pilgrims killed in the Sunday terror attack on a bus in Jammu's Reasi.NIA likely to take J&K's Reasi pilgrim bus terror attack caseHis body was brought to Delhi in an ambulance by his father Kuldeep Gupta and other family members. He was cremated near his house in northeast Delhi's Mandoli area on Tuesday.Saurav had gone to the Vaishno Devi shrine in Jammu with his wife Shivani Gupta to pray for a baby. The couple, which had been married for two years, was scheduled to return home later the same day."She saw her husband die in front of her eyes. She was inconsolable," Manoj Gupta, Saurav's uncle, told PTI.According to him, Sourav was a brave man with a strong build and 6-ft height."He was sitting behind the driver in a window seat when the terrorists attacked their bus. As soon the firing began, he raised an alarm but was shot," Manoj Gupta said.The bullet hit him in the back of his neck since he was sitting by the window."His wife Shivani Gupta escaped unhurt in the attack but suffered fractures in legs and face when the bus fell into a gorge," Manoj Gupta said."Shivani had even made a video call to her grandmother-in-law from the bus just before the attack to show her the scenic view," he said. Shivani is currently under treatment at Shanti Niketan Nursing Home near the couple's house.Saurav, who lost his mother at the age of three, is survived by his wife, father, who works in an export house, and a younger brother, who is studying in a college.Saurav too used to work in an export house in the Gandhi Nagar area.His uncle said the couple had gone to the Vaishno Devi shrine last week and on June 9, the two decided to go to the Shiv Khori temple on a bus."Indian Army must give a fitting reply to the terrorists responsible for the attack," he said.Nine people were killed and 41 injured as the terrorists opened fire at a 53-seater bus, which was on its way from the Shiv Khori temple to the Mata Vaishno Devi shrine in Katra Sunday evening.The bus veered off the road and fell into a deep gorge near the Teryath village of the Poni area of Reasi.

# Rahul Gandhi flags PM Modi's 'ministry of dynasts', calls out BJP's 'doublespeak' on nepotism

Congress MP Rahul Gandhi on Tuesday called out the "doublespeak" of the BJP on dynastic politics after it became clear that over a quarter of the ministers in the new ministry of Prime Minister Narendra Modi are from political families.Though six of those featured in Rahul's list of 20 dynasts that form part of what he calls "parivar mandal" instead of "mantri mandal" (ministry) have been members of Modi's previous ministries, this is the first time the scion of the Congress's first family has made a frontal attack on the BJP with the stick that has been often used against him.Posting a list of dynastic politicians in the council of ministers, Rahul wrote on X in Hindi: "Those who call the tradition of struggle, service and sacrifice of generations as nepotism are distributing power to their 'government family'. This doublespeak is called Narendra Modi."Nine of those on the list are cabinet ministers H.D. Kumaraswamy, Jyotiraditya Scindia, Kiren Rijiju, Chirag Paswan, J.P. Nadda, Kinjarapu Rammohan Naidu, Piyush Goyal, Virendra Kumar Khatik and Dharmendra Pradhan. Kumaraswamy is the son of former PM H.D. Deve Gowda, Scindia is a third-generation politician, Rijiju's father was the first protem Speaker of Arunachal Pradesh, Chirag is the son of Ram Vilas Paswan, Nadda is the son-in-law of former Madhya Pradesh minister Jayshree Banerjee, the fathers of Naidu, Goyal and Pradhan were former Union ministers and Khatik's father-in-law was a former minister of Madhya Pradesh. The other ministers from political families on the list are Raksha Khadse, Jayant Chaudhary, Kamlesh Paswan, Ram Nath Thakur, Jitin Prasada, Shantanu Thakur, Rao Inderjit Singh, Kirti Vardhan Singh, Ravneet Singh Bittu, Anupriya Patel and Annapurna Devi.Raksha is the daughter-in-law of former Maharash tra minister Eknath Khadse, Jayant is a third-generation politician, Paswan's father was a politician, Thakur is Karpoori Thakur's son, Jitin is Congress leader



Jitendra Prasada's son, Shantanu is a former Bengal minister's son, Inderjit is former Haryana CM's son, Kirti is a former UP minister's son, Ravneet is the son of slain Punjab CM Beant Singh, Anupriya is a BSP founding member's daughter and Annapurna is the wife of a former Bihar MLA.None of them matches the Nehru-Gandhi lineage in duration in politics but Rahul going on the offensive on dynastic politics marks a shift and comes on the heels of him silencing his critics - who see him as an entitled dynast - with the Bharat Jodo Yatras and the Congress campaign for the 18th Lok Sabha polls.

# Chandrababu Naidu Takes Oath As Andhra CM For Fourth Term

Three years after vowing to enter the Assembly only as Chief Minister, N. Chandrababu Naidu has been sworn in for his fourth term as the Chief Minister of Andhra Pradesh.The oath-taking ceremony, held near Gannavaram Airport in Kesarapalli on the outskirts of Vijayawada, saw the attendance of key figures including PM Modi and Home Minister Amit Shah.In a significant moment in 2021, Naidu had publicly shed tears for the first time after derogatory remarks were made against his wife by YSR Congress Party (YSRCP) leaders, prompting him to take a solemn vow to return to the Assembly only as Chief Minister.Against this backdrop, Chandrababu Naidu took oath as the CM of Andhra Pradesh. After taking



oath, AP CM hugged PM Modi at the stage.Followed by Chandrababu Naidu, JanaSena Pawan Kalyan and Naidu's son Nara Lokesh also took oath as council of Ministers in the state.Ahead of the oath-taking ceremony, Naidu reaffirmed his commitment to developing Amaravati as the state's sole capital. "With all your cooperation, I am swearing in tomorrow (as the CM) and I would like to thank you all for that. Prime Minister Narendra Modi is coming for the swearing-in ceremony," he stated, highlighting the support from the Union government for Andhra Pradesh's development.Naidu first became the Chief Minister of the then undivided Andhra Pradesh in 1995, serving two consecutive terms. In 2014, he became the first Chief Minister of the newly bifurcated Andhra Pradesh, holding office until 2019. His return to power follows a landslide victory in the 2024 elections.The NDA alliance in Andhra Pradesh, comprising the TDP, BJP, and Janasena, achieved a substantial majority in the Assembly, securing 164 seats. In the simultaneous Lok Sabha elections, the alliance captured 21 of the 25 parliamentary constituencies in the state.

# Why Delhi is shaken and stirred

PRIME Minister Narendra Modi's stranglehold on politics and the BJP's Hindutva citadel have been both shaken and stirred by the recent election results, and the coming monsoon session of the 18th Lok Sabha will surely be a teaser of things to come.But in the great game that is being played out in the rest of the world, in which the US, Russia and China remain key poles, it will be interesting to see how these countries respond to India's assertion that it is a stabilising power in a chaotic region.With Chinese troops still sitting on the LAC, PM Modi probably believes it's better to avoid the avoidable pleasantries.First things first. Earlier this week, National Security Adviser (NSA) Ajit Doval - the powerful 79-year-old former intelligence chief, now in his third term as NSA - and his US counterpart, Jake Sullivan, met in New Delhi to underline the importance of the transfer of critical technologies from the US to India.The important thing about this meeting, however, is the one that happened before the delegation-level talks - when Doval and Sullivan met without aides, without note-takers or anyone else in the room, for at least 30-40 minutes. For sure, there would have been recording devices embedded in the lamp-base or behind expensive art work - we all know this from the James Bond movies we are addicted to - and both would have later related the key points of their conversation to their respective officers.But make no mistake. No conversation on critical technologies, known as iCET, or the call on PM Modi or the half-hour 'chai pe charcha' between Sullivan and External Affairs Minister S Jaishankar would have been as important as this one (note that Kurt Campbell, the US Deputy Secretary of State and America's top diplomat on China, was also in town).And that is because when all the bells and whistles recede into the background - including the fine dining at Delhi's beautifully appointed Hyderabad House, the venue for all diplomatic engagements at the highest level - it is the exercise of hard power that courteously asserts itself.Some of that conversation definitely revolved around India's alleged attempt to kill Gurpatwant Singh Pannun, a pro-Khalistan activist in New York. According to the US indictment, Indian national Nikhil Gupta - whom the Czechs gave up to the Americans even as Doval and Sullivan talked in Delhi - was allegedly hired by a co-conspirator called 'CC-1', whom The Washington Post recently revealed to be an official of India's external intelligence agency, Ramp;AW, by the name of Vikram Yadav.We know all this by now. We also know that the Indians, in an attempt to mollify the Americans - when the smelly garbage was hitting the fan - repatriated Yadav to his parent cadre, the CRPF. He is now believed to be back in Chhattisgarh, allegedly swatting both flies and would-be Maoists.The alleged hit job was supposed to have been undertaken exactly a year ago, on June 22 - of course, it was foiled by the Americans, which is how Pannun is still alive, probably chomping on bagels-and-cheese or even aloo ka paratha back home in New York. In the recent Lok Sabha elections, he was reduced to sending Punjabi voice notes urging people to support Sikh radicals like Amritpal Singh; sure, he won from Khadoor Sahib, but that had far more to do with Punjab's forever



angst against Delhi, rather than any persuaded emotions of separatism. The point is, dead or alive, Pannun is irrelevant.Sullivan and Doval would have gone all over this, in their own way. Doval is not the type to apologise - no self-respecting intelligence officer ever does, and why should he, pray - but all sides know that in this high-stakes game in which all nations measure one another up for brains, brawn and potential, India is a quarter of a step down today.But the Indians also have a long memory. There is the matter of Rabinder Singh, the Ramp;AW agent who was exfiltrated by the Americans in 2004. No one in Delhi has quite forgotten how he was smuggled out, via Nepal, even though both countries had, by then, sworn to be 'natural allies'. Those of you who are spy movie addicts should watch Vishal Bhardwaj's Khufiya today, if you haven't already - and know that the real story is dirtier, sadder and far less glamorous.The more important question today, as Modi has taken charge for the third time, is what kind of a relationship does India want from the US - and vice-versa. And then there is the small matter of New Delhi asserting its relationship with Russia, both because it continues to get cheap oil from there - which it not so quietly re-exports to the refineries of Europe, which are desperate for cheap Russian oil they have been prohibited from buying since the Russian war against Ukraine began two years ago - and its continued dependence on Russian weapons. It's also why, as Delhi has made clear, it is walking the middle path on Ukraine.Thus, it seems more than likely that Modi will travel in October to Kazan in the heart of Russia - a city that symbolises the 1552 victory of the Russian Orthodox Tsar, Ivan the Terrible, over the Mongols and the massive expansion of Islam, like no other - for the BRICS summit, the acronym for the Brazil-Russia-India-China-South Africa organisation, that has now been expanded to incorporate players like the UAE and Saudi Arabia. Remember that Ivan's victory took place only 26 years after Babur becomes the Emperor of Hindustan in 1526.Modi, sort of, owes it to Vladimir Putin - the PM hasn't visited Moscow since Putin came to Delhi in December 2021 - and especially since Modi isn't going to the China-led Shanghai Cooperation Organisation's summit in Astana, Kazakhstan, in July. Putin will be in Astana, of course - Kazakhstan is part of Russia's near-abroad - as will Xi Jinping. But with Chinese troops still sitting on the LAC with India, Modi probably believes it's better to avoid the avoidable pleasantries.Guess who will be watching closely when Modi goes to Kazan? From Washington DC to Delhi, via Moscow and Beijing, the great game is certainly alive and well.

# Cracks On Atal Setu, Alleges Mumbai Congress Chief. BJP Hits Back

Cameramen in tow, Maharashtra Congress chief Nana Patole pointed to the cracks on the road, alleging corruption in the construction of Atul Setu sea bridge, also known as Mumbai Trans-Harbour Link (MTHL), which connects south Mumbai to Navi Mumbai, within months of inauguration.Mr Patole, who inspected the bridge during the day, claimed that the construction quality of the bridge was poor and that a portion of the road has caved in by one foot. A wooden stick in hand, he lowered it in the gap between the cracks, spotlighting the seriousness of the matter."A portion of the Atal Setu bridge has developed cracks within three months of the inauguration and a half-a-kilometre-long stretch of the road near Navi Mumbai has caved in by a foot. The state has spent Rs 18,000 crore for the MTHL," said Mr Patole.However, the ruling BJP as well as the Mumbai Metropolitan Region Development Authority (MMRDA), which is the nodal agency for the project, said that the cracks were not on the bridge itself but on the approach road from Ulwe in Navi Mumbai."There have been rumours circulating about cracks on the MTHL bridge. We want to clarify that these cracks are not on the bridge itself but on the approach road connecting MTHL from Ulwe towards Mumbai," said the MMRDA."Stop maligning Atal Setu," the BJP posted on X.Maharashtra Deputy Chief Minister Devendra Fadnavis asserted that there is no danger to Atal Setu and termed the allegations as part of Congress' "long term plan to create a rift with the help of lies"."There is no crack on Atal Setu. Nor is there any danger to Atal Setu. This picture is of the approach road. But one thing is clear that the Congress party has made a long term plan to create a rift with the help of lies. Talks of constitutional amendments during elections, unlocking of EVMs through phone after elections and now such



lies. Only the people of the country will defeat this 'Darar' plan and the corrupt behaviour of Congress," Devendra Fadnavis posted on X.Built at a cost of Rs 17,840 crore, this six-lane bridge is 21.8 km long with a 16.5 km section over the sea"This is a service road. This is a connecting part of the main bridge. These are minor cracks and they are being filled up and will be repaired by today itself. There has been no traffic disruption because of this," said Kailash Ganatra, Project Head, Atal Setu, PKG4.

# After Allegations Of Mismanagement, Haj Body Asked To Explain Fees Collected From Pilgrims

Mumbai: After complaints from Indian pilgrims about crowding in hotel rooms and tents at the recently concluded Haj pilgrimage to the holy cities of Makkah and Medina, community groups in Mumbai have asked the Haj Committee of India (HCI) to explain the alleged mismanagement. Officials from the HCI were not available for a response to the allegations.The five-day pilgrimage ended on Tuesday. Pilgrims will start returning to India in the next few days, but messages and reports posted by pilgrims on social media said they faced hardships in accommodation, travel, and food.The HCI, constituted by the Ministry of Minority Affairs, cares for pilgrims who travel using their quota. Of the 1,75,000 Hajis who traveled from India this year,



more than two-thirds took the assistance of the HCI, paying around Rs 3,21,000 each for the tour. The remaining booked their travel through private tour operators who usually charged double the amount.Trustee of the Jama Masjid, Mumbai's most important mosque, Shuiab Khateeb, has sent an application under the Right To Information Act to the HCI asking how the money charged as fees from pilgrims was spent."Five to six people had to share a hotel room, using common kitchens and toilets. Nearly 20 people had to share a kitchen W. There was one toilet for every two rooms. Hajis had to buy their food. We calculated the cost of this accommodation and airfare. We are of the view that the fee paid by the pilgrims was exorbitant compared to the services that were provided. The expenses per pilgrim should not be over Rs two lakh," said Khateeb.There are also allegations that many employees of the HCI traveled free as part of a special category of pilgrims, called 'Khadim ul Hujjaj'. Pilgrims have complained about lack of cleanliness in the camps, inadequate food, and overcrowding in the tent city in Mina where pilgrims stay for rituals.




# మల్లూ మందన్న అని పిలవాలేమో!



యువహృదయాలను కొల్లగొట్టిన రష్మిక మందన్న నేషనల్ క్రష్ గా వెలిగిపోతోంది. పుష్ప చిత్రంతో పాన్ ఇండియన్ లో ఫాలోయింగ్ సంపాదించుకుంది. రష్మిక పబ్లిక్ అప్పియరెన్స్ లకు విపరీతమైన స్పందన కనిపిస్తోంది. ఇటీవల కేరళలో జరిగిన ఓ ఈవెంట్లో తనను చూసేందుకు విచ్చేసిన అభిమానులను చూసి రష్మిక ఎమోషనల్ అయ్యారు.కేరళలో ఓ పబ్లిక్ ఈవెంట్ కి హాజరైన రష్మికను చూసేందుకు దాదాపు 2 వేలమంది అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా రష్మిక తనదైన శైలిలో స్పందించారు. అభిమానులనుద్దేశించి ఓ ట్వీట్ చేశారు. ఓ కార్యక్రమంలో భాగంగా జులై 25న కేరళలోని కరునాగపల్లికి వెళ్లా. ఆ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. వాళ్లు నాపై చూపించిన ప్రేమ చూసి ఆశ్చర్యపోయా. అంత ప్రేమను అస్సలు ఊహించలేదు. వారి అభిమానంతో నా హృదయం నిండిపోయింది. నన్ను ఆరాధిస్తున్నందుకు, జాగ్రత్తలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు. ఇంతమంది ప్రేమ పొందేందుకు ఏం చేశానో తెలియదు. కానీ సంతోషంగా ఉన్నా. మిమ్మల్ని ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటాను అని అన్నారు. కేరళలో రష్మిక ఫాలోయింగ్ చూసాక మల్లూ రష్మిక అని పిలవాలేమో! అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం అరడజను చిత్రాలతో బిజీగా ఉన్న రష్మికకు 2024-25 సీజన్ బెస్ట్ సీజన్ కాబోతోంది. పుష్ప 2-ది గర్ల్‌ఫ్రెండ్-సికందర్-కుబేర లాంటి భారీ పాన్ ఇండియా చిత్రాల్లో రష్మిక నటిస్తోంది. వీటితోపాటు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కిస్తోన్న బాలీవుడ్ చిత్రంలోనూ కథానాయికగా నటిస్తోంది.

**కుబేర సహనటుడు ధనుష్‌కి విష్**


పుట్టినరోజు శుభాకాంక్షలు ధనుష్! అంటూ తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో శుభాకాంక్షలు తెలియజేసిన రష్మిక కుబేర గురించి కొన్ని విషయాలు రివీల్ చేసింది. ధనుష్ నటించిన కుబేర నుండి కొత్త పోస్టర్‌ను షేర్ చేసిన రష్మిక ధనుష్ తో కలిసి ఉన్న ఫోటో లేకపోవడంపై తన విచారాన్ని వ్యక్తం చేసింది. మేం కలిసి ఉన్న ఫోటో లేదు.. మా సినిమా షూటింగ్ ఎక్కువగా ఫోటోజెనిక్ గా లేని ప్రాంతాల్లో జరుగుతుంది. కానీ ఈ పోస్టర్ నాకు చాలా ఇష్టం. కాబట్టి దీనితో నేను మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. అని వెల్లడించింది.కుబేర గురించి ముందుగా లీక్ అయిన కథాంశం ప్రకారం.. ధనుష్ ఈ చిత్రంలో ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఒక ఇల్లు లేని వ్యక్తిగా కోటీశ్వరుడిగాను కనిపిస్తాడు. మరోవైపు నాగార్జున ముంబైకి చెందిన మాఫియా డాన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. రష్మిక కూడా ఇలాంటి షాడో పాత్రను పోషిస్తోంది. ఈ చిత్రం స్కామ్ నేపథ్యంలో సాగుతుంది. తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ భారీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# తొలివారం నుంచే పుష్పరాజ్ బరిలోకి!



పుష్ప-2షూటింగ్ మొదలైన నాటి నుంచి గ్యాప్ లేకుండా సుకుమార్ అండ్ టీమ్ నిరంతరం పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. షూట్ అంతా ఏపీ-తెలంగాణ ప్రాంతాల్లోనే ఉండటంతో టీమ్ అంతా ఇక్కడే ఉండి పనిచేస్తోంది.ఔట్ డోర్ షూట్ అంటూ లేదు. పాటలకు కూడా విదేశాలకు వెళ్లే అవకాశం లేదు. కథాను గుణంగా పాటలు డిజైన్ చేసిన నేపథ్యంలో పాటల కోసం ప్రత్యేకంగా ఖర్చు అవసరం లేదు.మొదటి భాగం షూటింగ్ ఎలా ముగించారో రెండవ భాగాన్ని అలాగే ముగించనున్నారు. నటీనటుల్లో బన్నీ మాత్రమే అవసరం మేర విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆసమయంలోనే సుకుమార్ కూడా రెస్ట్ మోడ్ లోకి వెళ్తున్నారు. అవసరం అనుకుంటే? సెట్స్ కి వెళ్తున్నారు.ఇటీవలే బన్నీ ఫ్యామిలీతో వెకేషన్కి వెళ్లి తిరిగొచ్చాడు. ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉంటున్నాడు. దీంతో బన్నీ వచ్చే వారం నుంచి యధావిధిగా షూటింగ్లో పాల్గొంటాడని సమాచారం.శనివారం నుంచి ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో జరుగుతోంది. దీనిలో బన్నీ లేని సన్నివేశాల్ని ఇతర కీలక నటీనుటులపై చిత్రీకరిస్తున్నారు. బన్నీ జాయిన్ అయిన నాటినుంచి పతాక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. డిసెంబర్ 6న రిలీజ్ తేదీగా ప్రకటించిన నేపథ్యంలో సమయం కూడా ఎక్కువగానే ఉంది. అయితే షూటింగ్ తో సంబంధం లేకుండా మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఏక కాలంలో జరుగుతున్నాయి.షూటింగ్ పూర్తయినంత వరకూ ఆ పనుల్నివెంట వెంటనే ముగిస్తున్నారు. దీంతో పోస్ట్ ప్రొడక్షన్ కోసమంటూ సుకుమార్ ప్రత్యేకంగా సమయం కేటాయించడం లేదు. తన టెక్నికల్ టీమ్ ఆపనుల్ని దగ్గరుండి చూసుకుంటుంది.అవసరం పడితే సుకుమార్ స్టూడియోకి వెళ్తున్నారు. అలాగే ఖాళీ సమయాల్లోనూ ఆ పనుల్లో ఉంటున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే.

# దేవర లీక్స్ మ్యాటరేంటీ ?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం దేవర మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా.. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. జనతా గ్యారేజ్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల కాంబినేషన్ లో రానున్న ఈ చిత్రంపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సెప్టెంబర్ 27వ తేదీన వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానుంది.అయితే ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ఏప్రిల్ 5వ తేదీన విడుదల చేయాలని మేకర్స్ ముందుగా అనుకున్నారు. కానీ షూటింగ్ ఎక్కువ పెండింగ్ ఉండడంతో అక్టోబర్ 10వ తేదీకి వాయిదా వేశారు. ఆ తర్వాత సెప్టెంబర్ కు ప్రీపోన్ చేశారు. శరవేగంగా జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు చివరి దశలో ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ లో షూటింగ్ జరుగుతోంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్ అండ్ ఫస్ట్ సింగిల్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. త్వరలోనే సెకండ్ సింగిల్ ను విడుదల చేయనున్నారు.తాజాగా ఈ మూవీ సెట్స్ నుంచి ఎన్టీఆర్ లుక్ లీక్ అయింది. లీక్డ్ ఫోటోలో ఎన్టీఆర్ మాస్ లుక్ లో కనిపిస్తున్నారు. గడ్డం, ఉంగరాల జుట్టు, మెలితిరిగిన కండలతో ఎన్టీఆర్ ఓ రేంజ్ లో ఆకట్టుకుంటున్నారు. దీంతో నెటిజన్లు, అభిమానులు ఆ ఫోటోను తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఎన్టీఆర్ డిఫరెంట్ గా కనిపిస్తున్నారని అంటున్నారు. మాస్ లుక్ లో అదరగొట్టేశారని చెబుతున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ డ్యుయల్ రోల్ చేస్తున్నారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి.దీంతో లీక్డ్ పిక్.. తారక్ మరో రోల్ కు సంబంధించినది అయ్యి ఉంటుందని చెబుతున్నారు. పవర్ ఫుల్ పిక్ అని ట్రెండ్ చేస్తున్నారు. పిక్స్ చూస్తుంటే ఫుల్ మాస్ గా కొరటాల సినిమా తీస్తున్నట్లు అర్థమవుతుందని అంటున్నారు. అయితే దేవర మూవీ సెట్స్ నుంచి ఫోటోస్ లీక్ అవ్వడం ఇదే ఫస్ట్ టైం కాదు. ఇంతకు ముందు కూడా బయటకు వచ్చాయి. గోవాలో షూటింగ్ జరుగుతున్న సమయంలో బీచ్ లో షూట్ చేసిన ఒక సీన్ లీక్ అయింది. అందులో ఎన్టీఆర్ నడుస్తూ కనిపించారు.ఆ తర్వాత గోవా షెడ్యూల్ లోనే జరిగిన పడవ సీన్ కూడా లీకైంది. దీంతో దేవర మేకర్స్ అలెర్ట్ అయ్యి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయినా లీక్స్ బెడద తప్పట్లేదు. అయితే లీక్ అయిన పిక్స్ లో ఎన్టీఆర్ ను చూశామన్న హ్యాపీ నెస్ ఉన్నా.. లీక్స్ అవ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. మరికొందరు.. లీక్ అవ్వడం ఎలానో అయింది.. ఇక షేర్ చేయడం ఆపండని కామెంట్స్ పెడుతున్నారు. ఏదేమైనా దేవర మంచి మాస్ ఎంటర్టైనర్ గా రానుండడం పక్కా అనే చెప్పాలి.

# బాక్సాఫీస్ ధనుష్ వంద స్పీడులో



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ 50వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన మూవీ రాయన్. ఆయన స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్ తో రాయన్ సినిమాని నిర్మించింది. జులై 26న థియేటర్స్ లోకి వచ్చిన ఈ సినిమాకి మొదటి రోజే సాలిడ్ ఓపెనింగ్స్ వచ్చాయి. రిలీజ్ కి ముందు పెద్దగా హైప్ క్రియేట్ చేయలేకపోయినా కూడా బీ, సీ సెంటర్స్ లో రాయన్ మూవీ మంచి కలెక్షన్స్ ని అందుకోగలిగింది.ఈ సినిమాకి పాజిటివ్ టాక్ రావడంతో వీకెండ్ మూడు రోజులు కూడా మంచి వసూళ్లు వచ్చాయి. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ ఈ చిత్రంలో ధనుష్ తమ్ముడిగా కీలక పాత్రలో నటించాడు. మాస్ అండ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో ధనుష్ ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. ధనుష్ నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు ఈ చిత్రంలో పుష్కలంగా ఉండడంతో జనాల్లోకి మౌత్ టాక్ బలంగా వెళ్ళింది.దీంతో మొదటి మూడు రోజుల్లోనే ఈ సినిమా వరల్డ్ వైడ్ గా 75 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ధనుష్ కెరియర్ లోనే అత్యధిక కలెక్షన్స్ దిశగా ఈ మూవీ దూసుకుపోతోంది. 100 కోట్ల క్లబ్ లో రాయన్ చిత్రం మరో రెండు మూడు రోజుల్లో చేరడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. ఏఆర్ రెహమాన్ సంగీతం కూడా సినిమాకి అదనపు అస్సెట్ అయ్యిందనే టాక్ కోలీవుడ్ సర్కిల్ లో నడుస్తోంది.ఇదిలా ఉంటే కెప్టెన్ మిల్లర్ సినిమాతో కమర్షియల్ ఫ్లాప్ అందుకున్న ధనుష్ కి రాయన్ మంచి సూపర్ హిట్ అందించబోతుందని సినీ విశ్లేషకులు సైతం చెబుతున్నారు. ఆగస్టు మొదటి వారంలో చెప్పుకోదగ్గ సినిమాలు అయితే రిలీజ్ కావడం లేదు. దీంతో రాయన్ లాంగ్ రన్ లో మంచి వసూళ్లని అందుకునే ఛాన్స్ ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. రాయన్ సినిమాలో ధనుష్ చెప్పిన కథ పాతదే ఆయన దానిని ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యేలా నెరేట్ చేయగలిగారు.ఈ సినిమాలో ఎస్ జె సూర్య ప్రతినాయకుడిగా నటించారు. రాయన్ మూవీకి తెలుగులో కూడా మంచి ఆదరణ లభిస్తుంది. సార్ మూవీ తర్వాత ధనుష్ ఖాతాలో రాయన్ మరో సక్సెస్ ఫుల్ చిత్రంగా మారబోతోందని తెలుస్తోంది. ఈ సినిమా తర్వాత ధనుష్ నుంచి పాన్ ఇండియా రేంజ్ లో కుభేర ప్రేక్షకుల ముందుకి రానుంది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది.. 2025 ఏడాది ఆరంభంలో కుభేర మూవీ థియేటర్స్ లోకి వచ్చే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది.

# ఒలింపిక్స్ ఛాంపియన్లు అన్నాచెల్లి...



వారిద్దరూ అన్నా-చెల్లెలు. పైగా జూడో ప్రపంచ ఛాంపియన్లు. ఈసారి పారిస్ ఒలింపిక్స్ ఒకరికి సంతోషాన్నివ్వగా..మరొకరికి తీవ్ర నిరాశను మిగిల్చింది. వారే జపాన్‌కు చెందిన ఉటా అబే- హఫుమి అబే. వీరిద్దరూ టోక్యోలో జరిగిన ఒలింపిక్స్‌లో స్వర్ణాలు గెలుచుకొన్నారు. చెల్లి ఉటా అండర్-52 కేజీల విభాగంలో స్వర్ణం దక్కించుకోగా.. అదేరోజు సోదరుడు అండర్ 66 కేజీల విభాగంలో పసిడి పతకం పొందాడు. ఇది వారి జీవితంలో మరువలేని తీపి జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఈసారి పారిస్‌లో కూడా అదే రికార్డును పునరావృతం చేస్తారని అభిమానులంతా భావించారు.

**చెల్లి ఓటమి..**

ఇక పారిస్ ఒలింపిక్స్‌లో కూడా ఆదివారమే వీరిద్దరి గేమ్స్ జరిగాయి. తొలుత చెల్లి ఉటా అబే మహిళల జూడోలో రెండో రౌండ్‌లోనే ఓటమి పాలైంది. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన డియోరా కల్దియోరవ చేతిలో ఓటమి పాలైంది. దీంతో ఆమె ఒక్కసారిగా మ్యాట్‌పై కుప్పకూలి రోదించింది. ఆమె సహాయక సిబ్బంది వచ్చి ఓదార్చేందుకు యత్నించినా.. ప్రయోజనం లేకపోయింది. అక్కడ ఉన్న జపాన్ మద్దతుదారులు ఉటా, ఉటా అంటూ నినాదాలు చేశారు.

**కొన్ని గంటల తర్వాత ఆమె సోదరుడి విజయం..**

అక్కడికి కొన్ని గంటల్లో ఆమె సోదరుడు హఫుమి అబే బ్రెజిలియన్ క్రీడాకారుడు విలియమ్ లిమాను ఓడించి రెండో ఒలింపిక్ స్వర్ణాన్ని తన ఖాతాలో వేసుకొన్నాడు. "ఈ స్థాయి తీవ్రమైన పోటీని ఎప్పుడూ చూడలేదు. 2028లో కూడా నేను నా ఒలింపిక్ టైటిల్ నిలబెట్టుకొనేందుకు వస్తాను. సానుకూల దృక్పథంతో ఉండాలని నా చెల్లి (ఉటా)కి చెబుతాను. ఇద్దరం కలిసి ముందుకుసాగుదామని కోరతాను" అని పేర్కొన్నాడు. ఈ పోటీలను వీక్షించేందుకు ఉటా అబే కూడా వేదిక వద్దకు వచ్చారు.

# పారిస్ ఒలింపిక్స్‌లో షూటర్ల సత్తా.. కాంస్య పోరుకు మను బాకర్ జోడీ



పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం ఖాయమయ్యేలా కన్పిస్తోంది. షూటింగ్ 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్‌లో మను బాకర్ - సరబ్‌జోత్ సింగ్ జోడీ మూడో స్థానంలో నిలిచింది.

**కాంస్యం బరిలో చోటు దక్కించుకుంది.**

క్వాలిఫికేషన్ పోరులో టాప్-4లో నిలిచిన వారు ఫైనల్ పతక పోరుకు అర్హత సాధిస్తారు. ఇందులో మొదటి రెండు స్థానాల్లో ఉన్న వారు స్వర్ణం కోసం పోటీ పడతారు. అక్కడ ఓడిన వారికి రజతం లభిస్తుంది. ఇక, మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నవారు కాంస్య పోరు కు తలపడుతారు. సోమవారం జరిగిన ఈ అర్హత మ్యాచ్‌లో మను-సరబ్‌జోత్ జోడీ 580 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. దీంతో మంగళవారం వారు దక్షిణకొరియా ద్వయంతో కాంస్య పతకం కోసం పోటీ పడనున్నారు. ఇందులో గెలిస్తే భారత్‌కు మరో పతకం దక్కుతుంది. ఇదే విభాగంలో పోటీ పడిన మరో భారత జోడీ రిథమ్-అర్జున్ చీమా పదో స్థానానికి పరిమితమైంది.ఇప్పటికే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల విభాగంలో మను బాకర్ కాంస్యం నెగ్గిన సంగతి తెలిసిందే. మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ పతకం గెలిస్తే ఒలింపిక్స్‌లో మను (%హ్త్రశీశీవతీ మీఖఅబ దీష్ఘుఎవతీ%) చరిత్ర సృష్టించినట్లే. ఈ విశ్వక్రీడల్లో ఒకటికి మించి పతకాలు సాధించిన భారత క్రీడాకారులు ఇద్దరే. ఒకరు రెజ్లర్ సుశీల్, మరొకరు షట్లర్ సింధు. వీళ్లిద్దరూ రెండేసి పతకాలు సాధించారు. కానీ ఒక్క ఒలింపిక్స్ (%హ్శ్రీఎజూఅఎం%)లో రెండు పతకాలు సాధించిన భారత క్రీడాకారులు ఎవ్వరూ లేరు. ఆ అద్భుత ఘనత సాధించే అవకాశం ఇప్పుడు మను ముందుంది. కాగా.. ఆమె ఇంకా 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలోనూ పోటీ పడనుంది.

**ఫైనల్‌లో రమిత ఓటమి..**

ఇక, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల విభాగంలో భారత షూటర్ రమిత జిందాల్ నిరాశపర్చింది. సోమవారం జరిగిన ఫైనల్ పోరులో ఆమె ఏడో స్థానానికి పరిమితమైంది. అటు బ్యాడ్మింటన్ మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీశా జోడీ ఓటమిపాలైంది. గ్రూప్ దశలో జపాన్ ద్వయంపై వరుస గేమ్‌లు కోల్పోయి ఈ విభాగం నుంచి నిష్క్రమించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com